ప్రజాశక్తి

మంగళవారం 22 నవంబర్ 2022

8 పేజీలు

విశాఖపట్నం

అనకాపల్లి

గృహాల మంజూరులో మాయాజాలం

- జాబితాలో పేరున్నా ఇల్లు లేవంటున్న టిడ్కో
- జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన లబ్ధిదారులు

రంగులతో సిద్ధమైన టిడ్కో గృహాలు

తమకు న్యాయం చేయాలంటూ కలెక్టరేట్‌కు వచ్చిన బాధితులు

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

2018లో ఆ ప్రాంతంలో ఇళ్ల ఇస్తామని చెప్పి గత ప్రభుత్వం అక్కడ పేదలందరినీ ఖాళీ చేయించింది. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన (పిఎంఎవై) కింద ఇళ్ల నిర్మాణానికి నాడు శ్రీకారం చుట్టారు. కానీ అవి పూర్తికాలేదు. 2019లో వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇళ్లను 2021 నాటికి పూర్తిచేశారు. కానీ నాటి జాబితాలో కొంతమంది పేర్లు నేడు కానరావడం లేదు. స్థలాల నుంచి ఖాళీ చేయించినప్పటి జాబితాకూ, ఇళ్లు తయారైన నాటికి సిద్ధం చేసుకున్న జాబితాకూ మధ్య తేడా రావడంతో పలువురు లబ్ధిదారులు లబోదిబో మంటున్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన స్పందన కార్యక్రమానికి నగరంలోని కంచరపాలెం దయానందనగర్ (రాజీవ్‌నగర్ కాలనీ) వాసులు వచ్చారు. తమకు జరిగిన అన్యాయంపై కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జునను ఫిర్యాదు చేశారు.

నిబంధనలను వర్తింపజేయని టిడ్కో

ఏ ఇల్లు అయితే గతంలో ఖాళీ చేయించారో వారికి రికార్డుల ఆధారంగా ఇంటి నిర్మాణం జరిగాక కేటాయింపులు చేయాలి. రాజీవ్‌నగర్ కాలనీలో 144 ఇళ్ల నిర్మాణం పూర్తయ్యాయి. గృహ ప్రవేశాలకు అధికారులు తాజాగా రంగం సిద్ధం చేస్తున్నారు. ఇదే సమయంలో రాజకీయాలు ఎంట్రీ ఇచ్చాయి. స్థానికేతరులను కొంతమంది నాయకులు స్థానికంగా ఎగదోయడం, ప్రోత్సహించడంతో స్థానికులకు ఇళ్లు లేకుండా పోతున్నాయి. ప్రస్తుతం ఈ పరిస్థితి కొంతమంది పేదలను ఈ ఏరియాలో వెంటాడుతోంది. దువాడ సూరమ్మ కుటుంబం ఇలా సోమవారం గ్రీవెన్స్ సెల్‌లో ఫిర్యాదు చేసింది. 144 ఇళ్లల్లో మిగతా 2లో..

దీక్షల్లో కూర్చున్న మత్స్యకార మహిళలు

'ఉక్కు'పై జగన్ మాట నిలబెట్టుకోవాలి

ప్రజాశక్తి - కలెక్టరేట్ : వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌ను ప్రైవేటీకరణ కాకుండా అడ్డుకుంటామని హామీ ఇచ్చి, ఆ మేరకు అసెంబ్లీలో ఏకగ్రీవంగా తీర్మానం చేయించిన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తన మాటను నిలబెట్టుకోవాలని సిఎఫ్‌టియుఐ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ కె.లక్ష్మి డిమాండ్ చేశారు. స్టీల్‌ప్లాంట్, ఇతర ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద విశాఖ అఖిలపక్ష కార్మిక, ప్రజాసంఘాల జెఎసి ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు సోమవారానికి 599వ రోజుకు చేరుకున్నాయి. దీక్షల్లో మత్స్యకార మహిళలు కూర్చున్నారు. వారినుద్దేశించి ఆమె మాట్లాడుతూ ఈ నెల 12న విశాఖకు వచ్చిన ప్రధాని మోడీని స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ చేయవద్దని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సభాముఖంగా కోరి ఉంటే బాగుండేదన్నారు మోడీ తన ప్రసంగంలో స్టీల్‌ప్లాంట్ గురించి ప్రస్తావించకుండా రాష్ట్ర ప్రజానీకాన్ని మోసగించారన్నారు. ప్లాంట్ పరిరక్షణ కోసం ఎన్ని రోజులైనా పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. దీక్షల్లో కూర్చున్న వారిలో ఎం.లక్ష్మి, ఎం.దివ్య, పి.దుర్గ, ఎ.లక్ష్మి, లండా ఎర్రమ్మ, లోకమ్మ, రాజు, రమ్య, చిన రాము పాల్గొన్నారు.

రూ.2.5 కోట్లతో 10 అంబులెన్స్‌లు

వార్త 8లో..

మబ్బులతో రైతుల బెంబేలు

వార్త 3లో..

పలు రైళ్లు రద్దు, దారి మళ్లింపు

వార్త 2లో..

కబడ్డీ విజేతలకు ట్రోఫీ అందజేస్తున్న పిఒ గోపాలకృష్ణ

ముగిసిన గిరిజన సంబరాలు

విజేతలకు బహుమతుల ప్రదానం వార్త మెయిన్‌లో..

ఎపి పోస్టల్ సర్కిల్ ఆధ్వర్యాన..

23 నుంచి ఫిలాటెలిక్ ఎగ్జిబిషన్

ఎగ్జిబిషన్ వివరాలు వెల్లడిస్తున్న మూర్తి

ప్రజాశక్తి - ఎంవిపి కాలనీ : ఆంధ్రప్రదేశ్ పోస్టల్ సర్కిల్ ఆధ్వర్యంలో ఈ నెల 23 నుంచి 25 వరకూ విశాఖపట్నంలోని రైల్వే న్యూ కాలనీ వద్ద ఉన్న సుబ్బలక్ష్మి కల్యాణ మండపంలో 13వ ఆంధ్రప్రదేశ్ ఫిలాటెలిక్ ఎగ్జిబిషన్-22 (అపెక్స్-22)ను నిర్వహిస్తున్నామని ఆంధ్రప్రదేశ్ సర్కిల్ పోస్టుమాస్టర్ జనరల్ డిఎస్‌విఆర్.మూర్తి తెలిపారు. సోమవారం సాయంత్రం ఎంవిపి.కాలనీలోని పోస్టల్ శాఖ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ 13వ రాష్ట్ర స్థాయి ఫిలాటెలిక్ ఎగ్జిబిషన్‌కు సంబంధించిన వివరాలను మీడియాకు వెల్లడించారు. ఎగ్జిబిషన్ ప్రారంభోత్సవానికి ఆంధ్ర విశ్వ కళాపరిషత్ ఉపకులపతి ప్రొఫెసర్ పివిజిడి.ప్రసాద్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతారన్నారు. ముగింపు కార్యక్రమంలో 25వ తేదీన వాల్తేరు డివిజన్ డిఆర్ఎం అనుప్ సత్పతి పాల్గొంటారని తెలిపారు ఎగ్జిబిషన్‌లో 109 మంది ఫిలాటాలిస్టులు సుమారు 5400 స్టాంపులను ప్రదర్శిస్తారన్నారు. అంతే కాకుండా స్టాంపులపై అవగాహన పెంచేందుకు విద్యార్థులకు ప్రత్యేక క్విజ్, వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ ఎగ్జిబిషన్‌లో ఉత్తమ ప్రదర్శనలకుగాను కేంద్ర కార్యాలయం నుంచి వచ్చే ప్రత్యేక బృందం విజేతలను ఎంపిక చేస్తుందన్నారు. 1800 మంది విద్యార్థులు హాజరుకానున్నట్టు తెలిపారు. ఈ ఎగ్జిబిషన్‌లో భాగంగా నాలుగు ప్రత్యేక కవర్లను ఆవిష్కరించనున్నామన్నారు. 23న స్కిల్ డెవలప్‌మెంట్ ఇనిస్టిట్యూట్‌పై ఒక కవర్‌ను, హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్‌పై మరో కవర్‌ను, 24న వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌పై ప్రత్యేక కవర్‌ను, 25న నావెల్ సైన్స్ అండ్ టెక్నాలజీ ప్రయోగశాల (ఎన్ఎస్‌టిఎల్)పై మరో కవర్‌ను విడుదల చేస్తామన్నారు. అపెక్స్‌పై అమెండ్‌డైమెంట్ రియాల్టీతో ఒక కవర్ విడుదల చేస్తామని తెలిపారు. ఈ ఎగ్జిబిషన్ మిగతా 2లో..

మొదటి పేజీ తరువాయి..

గృహాల మంజూరులో మాయాజాలం

స్థానికులకు 50కి మించి ఉండవని, స్థానికేతరులైన శ్రీకాకుళం, ఇతర జిల్లాలకు చెందిన (వారికి ఇళ్లు వేరేచోట ఉన్నా) కేటాయిస్తున్నారని వీరు వాపోతున్నారు. కొంతమందికి రుణాలు రావంటూ పలుచోట్ల తయారైన ఇళ్ల విషయంలో అధికారులు కేటాయింపులు ఆపేస్తున్నారు. పెదవాల్తేరు జాలారిపేటలో ఈ విధంగా పలు కుటుంబాలు అనర్హతకు గురయ్యాయి. 50 సంవత్సరాలు దాటితే బ్యాంకు రుణాలు రావని వారికి ఇళ్ల కేటాయింపుల విషయంలో ప్రభుత్వం వెనుకడుగు వేస్తోంది. ప్రభుత్వం ఈ ఇళ్లకు గ్రాంటుగా రూ.3 లక్షలు అందిస్తోంది. లబ్ధిదారుడు ఈ రుణాన్ని నెలనెలా వాయిదాల పద్ధతిలో చెల్లించాలి. లబ్ధిదారుని వాటా (బ్యాంక్ లోను) వారు ఎంపిక చేసుకున్న గృహం నమూనాను బట్టి ఆధారపడి చెల్లించాల్సి ఉంటుంది. ఎపి టిడ్కో ఇళ్ల విషయంలో స్థానికేతరులు రంగ ప్రవేశం చేసే అవకాశాలు విశాఖ నగరంలో పలుచోట్ల దర్శనమిస్తున్నాయి. ప్రభుత్వాధికారులు నిబంధనలను పక్కాగా అమలు చేసి గతంలో ఎవరి ఇళ్లను తొలగించారో వారికే కేటాయింపులు చేస్తే సమస్య ఉత్పన్నం కాదన్నది స్పష్టంగా తెలుస్తోంది.

23 నుంచి ఫిలాటెలిక్ ఎగ్జిబిషన్

అందరికీ కనువిందుగా ఉంటుందన్నారు. పిల్లలకు స్టాంపులపై అవగాహన పెంచుతుందన్నారు. సంస్కృతి, వారసత్వం, చరిత్ర, దేశ స్వాతంత్ర్యం కోసం దేశభక్తులు చేసిన త్యాగాలను వారు తెలుసుకుంటారన్నారు. కార్యక్రమంలో డైరెక్టర్ ఆఫ్ పోస్టల్ సర్వీస్ కర్నూల్ నుంచి ఎం.జగదీష్, ఆంధ్రప్రదేశ్ సర్కిల్ నుంచి అజిత్ కుమార్ నాయక్, బాల సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

హామీలను నెరవేర్చకుంటే ఉద్యమిస్తాం

ప్రజాశక్తి - కలెక్టరేట్ : విశాఖపట్నం పోర్టు అథారిటీ విసిటిఎల్ మత్స్యకారులకు ఇచ్చిన హామీలను తక్షణం అమలు చేయాలని, లేకుంటే ఉద్యమం తప్పదని ఎపి మత్స్యకారులు, మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు కర్రి చంద్రశేఖర్ హెచ్చరించారు. ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా బీచ్ రోడ్డులోని కొత్త జాలారిపేట గాంధీ బొమ్మ వద్ద సోమవారం సభ జరిగింది. 300 మంది మత్స్యకారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోర్టు అథారిటీ విసిటిఎల్ మత్స్యకారులకు ఇచ్చిన హామీలలో భాగంగా ఇంటికి ఒక ఉద్యోగం, రుషికొండ ప్రాంతంలో ఇంటి స్థలం, రూ.75 వేల ఆర్థిక సాయం ఇవ్వాల్సి ఉందన్నారు. మత్స్యకారులు పలుమార్లు ఆందోళనలు సాగించినప్పటికీ ఎటువంటి ఫలితమూ లేకుండా పోయిందన్నారు. ఈ నెల 23న జరుగనున్న చర్చలలో హామీలు అమలయ్యే విధంగా కలెక్టర్ చొరవ చూపాలన్నారు. లేనిపక్షంలో మత్స్యకారులను కదిలించి ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సురకల జయకుమార్, సిహెచ్.అయ్యప్పరాజు, నొల్లు పోతుస్వామి, వాడమల్ల పెంటయ్య మాస్టార్, ఎం.సుబ్బారావు పాల్గొన్నారు.

సముద్రంలో మునిగి మత్స్యకారుడు మృతి

ప్రజాశక్తి - కలెక్టరేట్ : స్థానిక ఫిషింగ్ హార్బర్‌లో పార్కింగ్‌లో ఉన్న బోటుకు చెందిన ఫ్యాన్‌ను సముద్రంలోనికి వెళ్లి మరమ్మతు చేస్తుండగా మత్స్యకారుడు ప్రమాదవశాత్తు సోమవారం మృతిచెందాడు. వన్ టౌన్ పోలీసుల కథనం మేరకు ఫిషింగ్ హార్బర్‌లో ఒక బోటు పార్కింగ్ చేశారు. ఆ బోటుకు చెందిన ఫ్యాన్ పాడైంది. దీనిని బోటు దిగువన ఉన్న సముద్రంలోకి వెళ్లి మరమ్మతు చేసేందుకు రాయితీ చిన అప్పన్న (40) వెళ్ళాడు. రెండు పర్యాయాలు సముద్రంలోకి వెళ్లి కొంతమేర పనిచేసి బయటకు వచ్చాడు. మూడోసారి మిగిలిన పని చేసేందుకు వెళ్ళి బయటికి రాలేదు. విషయాన్ని అక్కడి వారు గుర్తించి సముద్రంలోకి దిగి అతన్ని అతి కష్టం మీద బయటకు తీసుకువచ్చారు. వెంటనే అతనిని ఎఎన్ బీచ్ ఆసుపత్రికి తీసుకెళ్లారు. అప్పటికే ఆయన మరణించాడని వైద్యులు ధ్రువీకరించారు. మతుడు విజయనగరం జిల్లా భోగాపురం మండలం, చేపలు కంచర్ల గ్రామానికి చెందిన వ్యక్తి అని పోలీసులు తెలిపారు.

భూ కబ్జాలపై ధర్నా

ప్రజాశక్తి - కలెక్టరేట్ : విశాఖలో ప్రభుత్వ భూములను కాజేస్తున్న వైసిపి రాబందులను తరిమికొట్టాలని జనసేన కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ విజ్ఞప్తి చేశారు. దసపల్లా భూములు 22 ఎ నిషేధాజ్ఞలను కొనసాగించాలని డిమాండ్ చేస్తూ సోమవారం జనసేన పార్టీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. కలెక్టర్‌కు స్పందనలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ రూ.3 వేల కోట్ల విలువైన దసపల్లా భూములను, తమ వ్యాపార విస్తరణకు వైసిపి నాయకులు స్వాహా చేస్తున్నారని ఆరోపించారు. ఈ భూములపై ఇప్పటికే పెండింగ్ రిజిస్ట్రేషన్ జరిగిందన్నారు. గతంలో ఇక్కడ పనిచేసిన కలెక్టర్లు ఈ భూములు ప్రైవేటుపరం కాకుండా కాపాడుతూ వచ్చారన్నారు.

పలు రైళ్లు రద్దు, దారి మళ్లింపు

ప్రజాశక్తి - ఎంవిపి కాలనీ : ఖుర్దా డివిజన్‌లోని భద్రక్ - కపిలాస్ రోడ్ సెక్షన్‌లోని కొరెయి స్టేషన్ సమీపంలో ఖాళీ గూడ్స్ రైలు పట్టాలు తప్పిన కారణంగా పలు రైళ్లు రద్దయ్యాయి. కొన్నింటిని అధికారులు దారి మళ్లించారు. ఆ వివరాలను రైల్వే శాఖ అధికారులు సోమవారం వెల్లడించారు. 22863 హౌరా - ఎస్ఎంవి బెంగళూరు ఎక్స్‌ప్రెస్, 18045 షాలిమార్ - హైదరాబాద్ ఈస్ట్ కోస్ట్ ఎక్స్‌ప్రెస్ రైళ్ళను సోమవారం రద్దు చేశారు. 18046 హైదరాబాద్ -షాలిమార్ ఈస్ట్ కోస్ట్ ఎక్స్‌ప్రెస్ జరోలి మీదుగా దారి మళ్లించిన మార్గంలో నడుస్తుంది. 15906 దిబ్రూఘర్-కన్యాకుమారి ఎక్స్‌ప్రెస్ హిజిలీ-టాటా నగర్-నయాగర్-జఖాపురా మీదుగా దారి మళ్లించిన మార్గంలో వెళుతుంది. 12703 హౌరా-సికింద్రాబాద్‌ఫలక్‌నుమా ఎక్స్‌ప్రెస్ ఖరగ్‌పూర్ - టాటా నగర్ -నయాగర్ - జఖాపురా మీదుగా దారి మళ్లించిన మార్గంలో నడుస్తుంది. 12704 సికింద్రాబాద్-హౌరా ఫలక్‌నుమా ఎక్స్‌ప్రెస్ ఖుర్దా రోడ్ డివిజన్‌లో, సంబల్‌పూర్ సిటీ మీదుగా వెళ్తుంది. 22605 పురూలియా-విల్లుపురం రైలు ఖరగ్‌పూర్-టాటా నగర్ - నయాగఢ్ - జఖాపురా మీదుగా దారి మళ్లించిన మార్గంలో నడుస్తుంది. 20890 తిరుపతి-హౌరా ఎక్స్‌ప్రెస్ సంబల్‌పూర్ సిటీ మీదుగా దారి మళ్లించిన మార్గంలో వెళ్తుంది. 12246 ఎస్ఎంవి బెంగళూరు - హౌరా దురంతో ఎక్స్‌ప్రెస్ సంబల్‌పూర్ సిటీ మీదుగా, 12864 ఎస్ఎంవి బెంగుళూరు - హౌరా ఎక్స్‌ప్రెస్ జరోలి మీదుగా, 22305 ఎస్ఎంవి బెంగుళూరు-జాసిదిహ్ ఎక్స్‌ప్రెస్ జరోలి మీదుగా, 22808 చెన్నయ్ సెంట్రల్ -సంత్రాగచ్చి ఎక్స్‌ప్రెస్ జరోలి మీదుగా, 18048 వాస్కోడిగామా - షాలిమార్ ఎక్స్‌ప్రెస్ అంగుల్-సంబల్‌పూర్ సిటీ-జార్సుగూడ మీదుగా వెళ్తాయి.

12840 చెన్నయ్-హౌరా మెయిల్ ఎక్స్‌ప్రెస్ కటక్-అంగుల్-సంబల్‌పూర్ సిటీ-జార్సుగూడ మీదుగా దారి మళ్లించిన మార్గంలో నడుస్తుంది. 12841 షాలిమార్-ఎంజిఆర్ చెన్నయ్ కోరమండల్ ఎక్స్‌ప్రెస్ కటక్-అంగుల్-సంబల్‌పూర్ సిటీ-జార్సుగూడ మీదుగా దారి మళ్లించిన మార్గంలో వెళ్తుంది.

పోటీ పరీక్షలపై 23న అవగాహన

ప్రజాశక్తి - కలెక్టరేట్ : గ్రూప్ 1, గ్రూప్ 2, జిల్లా, హైకోర్టు, పోలీసు ఉద్యోగాల పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే యువత కోసం ప్రముఖ పోటీ పరీక్షల నిపుణులు, ఎంఎల్‌సి కెఎస్.లక్ష్మణరావుతో ప్రత్యేక ఇంటరాక్టివ్ సెషన్ అల్లూరి స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహిస్తున్నట్లు అల్లూరి స్టడీ సర్కిల్ కో-ఆర్డినేటర్ అభిమన్యు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆ రోజు ఉదయం 7:30 గంటలకు డాబా గార్డెన్స్‌లోని అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో ఈ కార్యక్రమం ఉంటుందన్నారు. యువత ఒత్తిడికి గురికాకుండా ఉండేందుకు, చిన్న, చిన్న తప్పిదాలతో నష్టపోకుండా ఉండేందుకు ఈ కార్యక్రమం దోహదం చేస్తుందన్నారు. యువత నుంచి వచ్చిన విజ్ఞప్తి మేరకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మరిన్ని వివరాలకు 9315014015 నెంబర్‌ను సంప్రదించాలన్నారు.

మత్స్యకారులకు నష్టం చేకూర్చొద్దు

ప్రజాశక్తి - కలెక్టరేట్ : టూరిజం డెవలప్‌మెంట్ పేరుతో సముద్రతీరంలో చేపడుతున్న ప్రాజెక్టులను నిలుపుదల చేయాలని, ఆ ప్రాజెక్టుల వల్ల సంప్రదాయ మత్స్యకారుల జీవనానికి తీవ్ర నష్టం కలుగుతుందని సంప్రదాయ మత్స్యకారుల యూనియన్ నాయకులు కె.లక్ష్మి అన్నారు. సోమవారం జివిఎంసి వద్ద యూనియన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు.

సిఎం ఆశయాలకు అనుగుణంగా పనిచేయాలి

ప్రజాశక్తి - ఎంవిపి కాలనీ : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆశయాలకు అనుగుణంగా యువతకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా భవిష్యత్తులో పనిచేయాలని రాజ్యసభ సభ్యులు వి.విజయసాయిరెడ్డి ఆకాంక్షించారు. ఎపి స్కిల్ ట్రైనింగ్, జాబ్ ఫెయిర్స్ సలహాదారునిగా గాది శ్రీధర్‌రెడ్డిని ప్రభుత్వం తాజాగా నియమించిన అనంతరం విజయసాయి రెడ్డిని ఆయన సోమవారం కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా విజయసాయి రెడ్డి పై విధంగా స్పందించారు. సిఎం నమ్మకాన్ని నిలబెట్టాలని తనకు దిశానిర్దేశం చేసినట్టు శ్రీధర్‌రెడ్డి తెలిపారు.


విజయసాయిరెడ్డిని కలిసిన శ్రీధర్‌రెడ్డి

గోల్డ్ లోన్ మేళాలో ఆఫర్లు

ప్రజాశక్తి - కలెక్టరేట్ : ఐఐఎఫ్ఎల్ ఫైనాన్స్ ఈ నెల 15 నుంచి డిసెంబర్ 31 వరకు కస్టమర్లందరికీ గోల్డ్ లోన్ మేళా బంపర్ ధమాకాతో గోల్డ్ లోన్‌పై అద్భుతమైన ఆఫర్లను ప్రారంభించినట్లు ఐఐఎఫ్ఎల్ ఫైనాన్స్ గోల్డ్ లోన్స్ బిజినెస్ హెడ్ సౌరభ్ కుమార్ తెలిపారు. సోమవారం నగరంలోని ఓ హోటల్‌లో జరిగిన కార్యక్రమంలో ఆయన మీడియాతో మాట్లాడారు.

శ్రీ వరాహలక్ష్మీనృసింహ స్వామి వారి దేవస్థానం, సింహాచలం, విశాఖపట్నం జిల్లా.
ఆర్.సి.నెం:సి3/4020/2020, తేది.20.11.2022, ఫోన్ నెం.9885054588, 9160969755

తాత్కాలికబహిరంగ వేలం ప్రకటన

శ్రీ స్వామి వారి దేవస్థానం నందు తేది.24.11.2022 ఉదయం గం॥ 11:00లకు కొండ దిగువ దేవస్థానం కార్యాలయం నందు అనగా (తేది.01.12.2022 నుండి తేది: 31.12.2022వరకు) ఒక నెల రోజులకు ఈ క్రింది తెలిపిన వివిధ లైసెన్సు హక్కునకు తాత్కాలికబహిరంగ వేలం నిర్వహించబడును.
1) కొండదిగువ భైరవ వాక వద్దపూజా సామగ్రి విక్రయించుకొనుటకు 2) సన్నిధి ఫలాలు 3) కొబ్బరి కాయలు మరియు పూజా సామగ్రి విక్రయించుకొనుటకు 4) వివాహ శుభకార్యములకు అవసరము సప్లయిర్స్ మరియు లైటింగ్ ఏర్పాటు చేసుకొనుటకు 5) సెల్ ఫోన్స్ మరియు కెమేరాలను బధ్రపరచుకొనుటకు 6) సామాన్లు(క్లోక్ రూమ్) బధ్రపరచుకొనుటకు 7) తొలిపావంచా వద్ద భక్తులు సమర్పించిన కొబ్బరి ముక్కలను ప్రోగు చేసుకొనుటకు 8) భైరవ స్వామి వారి దేవాలయం నందు ఐస్ క్రీమ్ అమ్ముకొనుటకు 9) గోపాలపట్నం పెట్రోల్ బంక్ వద్ద బుధవారం సంత మినహా మిగిలిన రోజులలో ఆశీలను వసూలు చేసుకొనుటకు 10) గురువారం సంతయందు ఆశీలు వసూలు చేసుకొనుటకు 11) గోపాలపట్నం పెట్రోల్ బంక్ వద్ద బుధవారం సంత యందు ఆశీలను వసూలు చేసుకొనుటకు 12) ఖాళీ నూనె, నెయ్యి మరియు జీడిపప్పు డబ్బాలు ఉన్నవి ఉన్నట్లుగా తీసుకొనిపోవుటకు 13) పైడితల్లమ్మ, బంగారమ్మ అమ్మవార్ల ఆలయం వద్ద కొబ్బరి ముక్కలు, చీరలు, రవికలు ప్రోగుచేసుకొనుటకు 14) గోవుల గోమయం (పేడ) ఉన్నవి ఉన్నట్లుగా తీసుకొనిపోవుటకు తాత్కాలిక హక్కునకు.

సం/-వి.త్రినాధరావు
కార్యనిర్వాహణాధికారి

PUBLIC NOTICE

It is hereby informed to all the general public that my client **Kodali Vijaya Kumar,** S/o. K.Venkateshwara Rao, Age 68 years, R/o. H.No.12-234, Adarash Nagar, Opp:IDPL Colony, Balanagar, Medchal-Malkajgiri District being the owner and possessor of plot No.59 of 'BLOOM FIELDS' Layout admeasuring 207.77 Sq Yards in survey No.61/2B,61/3,61/5, 61/7,61/8, 61/9, 61/10, 61/11, 61/12B, 61/13B, 61/14B, 61/15B, 61/16, 61/17,78/2, 78/3,78/4, 78/5, 78/6, 78/7, 78/8, 78/9, 78/10, 78/11, 78/12, 78/13, 78/14, 78/15, 78/16, 78/17,97/1 of Tunglam village, Gajuwaka Mandal within the limits of GVMC, Gajuwaka SRO, Vishakapatnam District. had entered into Agreement of Sale dt.12.01.2022 with Sri GANTLA APPALAKONDA, S/o.AppalaSwamy, R/o. D.No. 5-4-29/1/1, Thungalam, BHPV, VISHAKAPATNAM for valuable consideration. That in view of not complying his part of obligation in paying the balance sale conside ration within the stipulated time as agreed in the above said indenture, my client by way of legal notice dt.07.10.2022 was per petually cancelled the said Agreement of sale dt. 12.01.2022 in all respects and aspects.

As such the General public are hereby cautioned not to negotiate or deal with the said person in respect of the said plot and even inspite of this notice if any person or persons proceeds to deal with the above said plot with the said person they shall be doing so at their own risks and consequences for which my client shall in no way be responsible.

Hence this Notice.

K.RADHAKRISHNA
Advocate
Plot No.14/Part, Boudhanagar, Jeedimetla Village Suchitra Road, Quthbullapur MEDCHAL-MALKAJGIRI DIST.
Cell : 9963696704.

IN THE HON'BLE COURT OF THE I ADDL. SENIOR CIVIL JUDGE AT : VISAKHAPATNAM O.S.338/2021

Between :
Chinamana Srinivasa Rao ...Plaintiff
And
Padala Rupavathi & 2 others ...Defendants

SUMMONS

To,
Defendant No.2 :
Padala Ganesh Reddy, S/o. Late Srinivasa Reddy, Hindu, aged 25 years, R/at D.No. 18-43-10, Kothasalipeta, Maharanipeta,Visakhapatnam-02.

Please take notice that the above named plaintiff has instituted the above suit against you and the matter stands posted to **28-11-2022** for your appearance. You are hereby required to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on **28-11-2022 at 10:30 A.M** in the above Court to answer all material questions, failing which the matter will be heard and determined in your absence, exparte as per law.

B. SRINIVASA RAO &
U. HEMALATHA
Advocates
Visakhapatnam,
Cell: 9912668461.

IN THE HON'BLE COURT OF THE I ADDL. SENIOR CIVIL JUDGE AT : VISAKHAPATNAM I.A.192/2021 in O.S.338/2021

Between :
Chinamana Srinivasa Rao ...Petitioner/Plaintiff
And
Padala Rupavathi & 2 others ...Respondents/Defendants

NOTICE

To,
Respondent No.2 :
Padala Ganesh Reddy, S/o.Late Srinivasa Reddy, Hindu, aged 25 years, R/at D.No.18-43-10, Kothasalipeta, Maharanipeta,Visakhapatnam-02

Please take notice that the above named petitioner/plaintiff has instituted the above I.A against you and the matter stands posted to **28-11-2022** for your appearance. You are hereby required to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on **28-11-2022 at 10:30 A.M** in the above Court to answer all material questions, failing which the matter will be heard and determined in your absence, exparte as per law.

B. SRINIVASA RAO &
U. HEMALATHA
Advocates
Visakhapatnam,
Cell: 9912668461.

IN THE HON'BLE COURT OF THE VI ADDL. SENIOR CIVIL JUDGE AT : VISAKHAPATNAM E.A.283/2017 & E.A.293/2017 in E.P. 60/2016 in O.S.1031/2013

Between :
1.Smt. S.Narayanamma (Died)
2.S.Appalanaidu, S/o.Late Satyam
3.S.Satyanarayana,S/o.Appalanaidu,
4. S. Rama, D/o. Appalanaidu
...Petitioners/Proposed D.Hrs 2 to 4
And
M.Simhachalam & 3 others ...Respondents/J.Drs

NOTICE

To,
Respondents/J.Drs No.1 to 4 :
1.**M. Simhachalam,** S/o.Late. Suryanarayana, Hindu, aged about 53years,R/at.D.No.5-18/2, Rajeev Nagar, Yendada, Visakhapatnam
2.**M. Kanthamma,** W/o.Simhachalam, Hindu, aged about 48 years, Rest -do-
3.**M.Venkata Ramana,** S/o.Simhachalam, Hindu, aged about 38 years, Rest -do-
4.**M. Nagabushana Rao,** S/o. Simhachalam, Hindu, aged about 26 years, Rest -do-

Please take notice that the above named Petitioners/D.Hrs filed by the above E.P.60/2016 in O.S.1031/2013 against all of you and the matter stands posted to **28-11-2022** for your appearance. You are hereby required to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on **28-11-2022 at 10:30 A.M** in the above Court to answer all material questions, failing which the matter will be heard and determined in your absence, exparte as per law.

VOONA VIJAYA KUMAR,
VOONA SRI VARSHA, Advocates
Visakhapatnam-17,
Cell: 98480 81238.

IN THE HON'BLE COURT OF THE VI ADDL. DISTRICT JUDGE, AT: VISAKHAPATNAM CRL. APPEAL No.208/2022

Between:
Lakamsani Srinivas ...Appellant
And:
Lakamsani Venkata Lakshmi and another ...Respondents

NOTICE

To:
R-1: Lakamsani Venkata Lakshmi, W/o. Lakamsani Srinivas, Hindu, aged 40 years, R/o D.No.9-6-24/15, Flat No. 403, Ramya Apartments, Sivajipalem, Visakhapatnam
R-2: Master Lakamsani Vakul Sai, S/o. Lakamsani Srinivas, Hindu, aged 08 years, Rest-do-
(Being minor represented by her mother i.e.,1st respondent)

Whereas, the appellant herein above filed the aforesaid appeal against the orders passed by the Hon'ble IV Addl. Chief Metropolitan Magistrate at Visakhapatnam in Crl. M.P. 914/2018 in DVC.11/2018. Whereas it is found to the satisfaction of the Hon'ble Court that you i.e., the respondents refused to receive the notice tendered to you by the counsel for the appellant in the above appeal. The above mentioned respondents are therefore hereby directed to appear before the Hon'ble VI Addl. District Judge Court, Visakhapatnam either in person or through an Advocate or duly Authorized agent, in support of your defence to show cause on **08-12-2022 at 10.30 AM** (Forenoon) as to why reliefs prayed for should not be granted. TAKE NOTICE that in case of default to appear before the Hon'ble VI Addl. District Judge Court, Visakhapatnam, the appeal will be heard and determined in your absence.

(By the Order of the Hon'ble Court)

V.SATISH, Advocate
#4-57-2/1, LIG-55, Lawsons Bay Colony, Visakhapatnam,
Cell: 98485 18385

మబ్బులతో రైతుల బెంబేలు

ధాన్యం కొనని ఆర్‌బికెలు
తక్కువ ధరకు ప్రయివేటు వ్యక్తులకు విక్రయాలు

మబ్బులు రావడంతో ధాన్యాన్ని బస్తాలకు ఎక్కిస్తున్న రైతులు

ప్రజాశక్తి -ఆనందపురం : మండలంలోని బోని గ్రామంలో సుమారు 250 మంది రైతులు 380 ఎకరాలలో వరి సాగు చేశారు. పంట చేతికందడంతో గ్రామంలో మూడు రోజులుగా కోతలు కోస్తున్నారు. ఈ సమయంలో మబ్బులు రావడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. కోత మిషన్లు పెట్టి వరి పంటను కోస్తున్నారు. వచ్చిన ధాన్యాన్ని నిల్వ చేయడానికి వసతి లేక పంట పొలంలోనే అమ్మడానికి రైతులు చూస్తున్నారు. పంట పొలాల్లో వచ్చి ధాన్యం వల్ల రైతు భరోసా కేంద్రాలలో కొనడం లేదని రైతులు తెలుపుతున్నారు. ఇదే అదునుగా ప్రైవేటు దళారులు 81 కేజీల ధాన్యాన్ని రూ.1060 మాత్రమే కొనుగోలు చేస్తున్నారు. ప్రభుత్వ ధర ప్రకారం సుమారు రూ.1500 నుంచి రూ.1800 రావాల్సి ఉంది. నిల్వ చేసుకోలేక కేవలం రూ.1060కే విక్రయించాల్సి వస్తోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వాతావరణం మబ్బులు వేయడంతో వర్షాలు వచ్చే సూచనలు కనిపించడంతో పండిన పంట పోతుందని కోత కోసిన రైతులు ఆవేదన చెందుతున్నారు. ఆదివారం సుమారు 20 మంది రైతులు పంట పొలాల నుంచి తీసుకొచ్చిన ధాన్యాన్ని బోని కమ్యూనిటీ హాల్ వద్ద కుప్పలుగా పోసి బస్తాలకి ఎత్తుతున్నారు. వర్షం బెడద ఉండటంతో ఎంతోకొంత ధరకు ఇచ్చేయాల్సి వస్తుందని వాపోతున్నారు. ధాన్యం నిల్వ చేసుకునే విధంగా గొడౌన్లు ఏర్పాటుచేస్తే మంచిదని రైతు బోని గోవింద అభిప్రాయపడుతున్నారు. నాలుగు ఎకరాలు సొంతంగానూ, 6 ఎకరాలు కౌలుకు తీసుకొని పండిస్తున్నాను. ఎకరాకు 25 బస్తాలు మాత్రమే వచ్చాయి. ఇప్పుడు వర్షాలు వచ్చే పరిస్థితి కనబడటంతో రూ.1060కే విక్రయించేస్తున్నానని రైతు కనకల శ్రీను తెలిపారు. ధర నిర్ణయించి వెంటనే తీసుకునే విధంగా చర్యలు చేపట్టాలని సర్పంచ్ బోని అప్పలకొండ సన్యాసినాయుడు కోరారు. ధాన్యాన్ని రెండు రోజులపాటు ఆరబెట్టిన తర్వాత రైతు భరోసా కేంద్రాలకు తరలిస్తే తగిన ధరకు తీసుకుంటారని వ్యవసాయ అధికారి సంధ్యారత్నప్రభ తెలిపారు.

నేరాలు ఘోరాలు

ఆరుగురు జూదరుల అరెస్ట్

ప్రజాశక్తి -నర్సీపట్నం టౌన్ : స్థానిక ఐదు రోడ్ల జంక్షన్ సమీపంలో పేకాటాడుతున్న ఆరుగురు వ్యక్తులను అరెస్ట్ చేసినట్లు నర్సీపట్నం టౌన్ ఎస్ఐ ధనంజయనాయుడు తెలిపారు. అందిన సమాచార మేరకు సిబ్బందితో పేకాట శిబిరంపై దాడులు చేశామన్నారు. నిందితుల నుంచి రూ.19,800 నగదు, పేక ముక్కలు స్వాధీనం చేసుకున్నామన్నారు.

శంకుస్థాపన చేస్తున్న అక్కరమాని విజయనిర్మల, కార్పొరేటర్ రోహిణి

రహదారి పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి - ఆరిలోవ : జివిఎంసి 12వ వార్డు పరిధి పెదగదిలి, సింహగిరి కాలనీలో రోడ్లు, కాలువల నిర్మాణానికి సోమవారం కార్పొరేటర్ అక్కరమాని రోహిణి, విఎంఆర్‌డిఎ చైర్‌పర్సన్ అక్కరమాని విజయ నిర్మల శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రూ.20 లక్షలతో 32వ సచివాలయం పరిధిలో రోడ్లు, కాలువల నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు వైసిపి అధ్యక్షుడు కన్నేటి సుబ్బారెడ్డి, వైసిపి రాష్ట్ర సేవాదళ్ ప్రధాన కార్యదర్శి సత్తి మందారెడ్డి, ఎఇ అప్పాజీ తదితరులు పాల్గొన్నారు.

అన్నసమారాధనలు

ప్రజాశక్తి - యంత్రాంగం

ఆరిలోవ : కార్తీకమాసాన్ని పురస్కరించుకొని ఆరిలోవ కాలనీ, శివాజీనగర్-3 శివాలయంలో సోమవారం అన్నసమారాధనలు నిర్వహించారు. వైసిపి తూర్పు సమన్వయకర్త అక్కరమాని విజయనిర్మల వెంకట్రావు దంపతులు, వార్డు కార్పొరేటర్ కెల్ల సునీత సత్యనారాయణ దంపతులు, ఉపకార్ ఛారిటబుల్ ట్రస్టు సభ్యులు కంచర్ల అచ్యుతరావు, సింహాచలం దేవస్థానం బోర్డు సభ్యులు సంపంగి శ్రీనివాస్ అన్నాభిషేకం చేశారు. అనంతరం సుమారు 2 వేల మందికి అన్న సమారాధన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ గౌరవాధ్యక్షులు పిల్లి వీర్రాజు, సంఘ సభ్యులు, పాల్గొన్నారు.

9వ వార్డు పరిధి విశాలాక్షినగర్ భక్తతుకారాం రామాలయంలో అయ్యప్ప మిత్రబృందం ఆధ్వర్యాన సోమవారం వైసిపి సీనియర్ నాయకులు ఇజ్జాడ సత్యనారాయణ, సూర్య ప్రభ దంపతుల సహాయంతో సోమవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సుమారు 1000 మందికి పైగా హాజరయ్యారు.

మెట్టమీదపాలెంలో...

ప్రజాశక్తి- ఆనందపురం : కార్తీక సోమవారం పురస్కరించుకొని మండలంలోని మెట్టమీదపాలెం శివాలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భీమిలి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రౌతు శ్రీను రూ.6000 విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో సుమారు 5000 మంది భక్తులు అన్నప్రసాదం స్వీకరించారు. ఈ అన్నదాన కార్యక్రమానికి బంక మహేష్, గుడ్డ రమణ, గ్రామస్తులు ఆర్థిక సాయం అందించినట్లు ఆలయ ధర్మకర్త పెంటారావు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త నాగోతు పెంటారావు, రౌతు శ్రీనును సన్మానించారు.

ముగిసిన కిక్ బాక్సింగ్ ఛాంపియన్ షిప్

ప్రజాశక్తి - ఆరిలోవ : జివిఎంసి 13వ వార్డు పరిధి హెల్త్ సిటీ సమీపంలోని గ్రౌండ్స్‌లో డ్రాగన్ మాస్టర్స్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన విశాఖ జిల్లా కిక్ బాక్సింగ్ ఛాంపియన్ షిప్ పోటీలు సోమవారం ముగిశాయి. విజేతలకు ఎస్ఎస్ఎల్ఎస్ క్రియేషన్స్, ఉపకార్ సేవా సంస్థల అధినేత కంచర్ల అచ్యుతరావు, సినీ హీరో కంచర్ల ఉపేంద్ర బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, క్రీడల ద్వారా శారీరకదారుఢ్యం, మానసికోల్లాసం కలుగుతుందన్నారు. తమ సంస్థ ద్వారా ఇలాంటి కార్యక్రమాలకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్నామని తెలిపారు. ఈ కిక్ బాక్సింగ్ పోటీలకు సంపూర్ణ సహయ సహకారాలు అందించామన్నారు.

అప్పన్న సన్నిధిలో పోస్ట్ మాస్టర్ జనరల్

ప్రజాశక్తి-సింహాచలం: సింహాద్రి అప్పన్నను ఏపీ పోస్ట్ మాస్టర్ జనరల్ సోమవారం దర్శించుకున్నారు. వీరికి ఆలయ అధికారులు సాదరంగా స్వాగతం పలికారు. వీరు ముందుగా కప్పసంబాన్ని ఆలింగనం చేసుకున్నారు. బేడా మండపం చుట్టూ ప్రదక్షిణ చేశారు. స్వామి అంతరాయలంలోనూ, గోదాదేవి సన్నిధిలోనూ ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం మండపంలో అర్చకులు ఆశీర్వదించారు. అధికారులు తీర్థప్రసాదాలు అందించారు.

ముచ్చర్లలో సచివాలయం ఏర్పాటుకు వినతి

ప్రజాశక్తి- ఆనందపురం : ముచ్చర్ల గ్రామంలో సచివాలయం ఏర్పాటుచేయాలని కోరుతూ గ్రామస్తులు సోమవారం గ్రీవెన్స్‌లో జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ముచ్చర్లలో ఏర్పాటుచేయాల్సిన సచివాలయాన్ని కనమాం గ్రామానికి మార్చడం వల్ల ఇబ్బందులు తలెత్తుతున్నాయని వివరించారు. ముచ్చర్లలో భవన నిర్మాణానికి వసతులు ఉన్నాయని, సుమారు 8 కిలోమీటర్ల దూరంలో ఉన్న కణమం సచివాలయానికి ముచ్చర్లను అనుసంధానం చేయడం సరికాదని తెలిపారు. పరిశీలించి ముచ్చర్లలో సచివాలయం ఏర్పాటుచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శినగం ఎర్రయ్య, నాయకులు లంక రమణ, అప్పలనారాయణ, గుసిడి ముత్యాలు, సినగం గంగునాయుడు, శివ గురునాయుడు పాల్గొన్నారు.

శంకరరెడ్డి సేవలు మరువలేనివి

ప్రజాశక్తి- తగరపువలస : జ్యూట్ కార్మికుల హక్కుల కోసం ఎన్నో పోరాటాలు నడిపిన కార్మిక నేత కీర్తిశేషులు చిల్ల శంకర రెడ్డి కార్మిక వర్గానికి చేసిన సేవలు మరువలేనివని పలువురు కార్మిక సంఘం నాయకులు కొనియాడారు. స్థానిక జ్యూట్ మిల్లు కాంగ్రెస్ కార్మిక సంఘం కార్యాలయంలో సోమవారం శంకరరెడ్డి వర్ధంతి నిర్వహించారు. ముందుగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన నాయకత్వంలో చేసిన పోరాటాలు కార్మికుల్లో ఎంతో స్ఫూర్తిని నింపినట్లు కార్మిక సంఘం నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా నిడిగట్టు వృద్ధాశ్రమంలో నీలాపు శంకర రెడ్డి ఆర్థిక సాయంతో వృద్ధులకు మధ్యాహ్న భోజనం ఏర్పాటుచేశారు. కాంగ్రెస్ కార్మిక సంఘం ప్రతినిధులు జెవి.కైలాష్‌రెడ్డి, ఎం.ఆదినారాయణ, దల్లి అప్పలరెడ్డి, జిఅప్పారావు పాల్గొన్నారు. చిల్లపేటలో ఆయన విగ్రహం వద్ద నివాళులర్పించారు.

కెరీర్ గైడెన్స్‌పై సూచనలు

ప్రజాశక్తి -తగరపువలస : చిట్టివలస జిల్లా పరిషత్ బాలురు, బాలికల ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులకు కెరీర్ గైడెన్స్‌పై జనరల్ ఇన్సూరెన్స్ ఉద్యోగి జరజాపు సురేష్ కుమార్ సోమవారం పలు సూచనలు చేశారు. పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం పొట్నూరు మురళీ మోహన్‌రావు, రోజా మణి, గురుమూర్తిరెడ్డి, శ్రీనివాసరావు, జోగారావు పాల్గొన్నారు.

మత్స్యకారుల్లో రాజకీయ చైతన్యం పెరగాలి

కార్పొరేటర్ కొండబాబు

సభలో మాట్లాడుతున్న కార్పొరేటర్ కొండబాబు

ప్రజాశక్తి -భీమునిపట్నం : అన్ని విధాలా వెనుకబడిన మత్స్యకారుల్లో మరింతగా రాజకీయ చైతన్యం పెరగాల్సిన అవసరం ఉందని జివిఎంసి నాలుగో వార్డు కార్పొరేటర్, మత్స్యకార నాయకులు దౌలపల్లి కొండబాబు అన్నారు. వార్డు పరిధిలోని చేపలుప్పాడ, చొక్కావానిపాలెంలో ఉత్తరాంధ్ర మత్స్యకారుల అభివృద్ధి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ప్రపంచ మత్స్యకార దినోత్సవం సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కొండబాబు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. చట్ట సభల్లో మత్స్యకార సామాజిక వర్గానికి రాజకీయ ప్రాతినిధ్యం పెరగడం ద్వారానే తమ హక్కులు, అదనపు సౌకర్యాలు పొందడం సాధ్యమవుతుందన్నారు. ప్రతి ఏటా జూన్ నెలలో సముద్రంలో వేట సాగేదని, ఇప్పుడేమో నవంబర్ నెల వచ్చినా సరే వేట సాగే పరిస్థితులు లేవని తెలిపారు. సముద్రంలో మత్స్య సంపద గణనీయంగా తగ్గడమే కారణమని అభిప్రాయ పడ్డారు. మత్స్యకార నాయకులు వాసుపల్లి నల్లబాబు, కారి అప్పారావు, వాసుపల్లి ఎల్లయ్య, దూడ అచ్చారావు, మారుపల్లి అమర్నాథ్, ఉత్తరాంధ్ర మత్స్యకారుల అభివృద్ధి సంక్షేమ సంఘం అధ్యక్షులు చొక్కా భాస్కరరావు తదితరులు మాట్లాడుతూ, అన్ని విధాలా వెనుక బడిన మత్స్యకారులను కేంద్ర ప్రభుత్వం ఎస్టీ జాబితాలో చేర్చాలని కోరారు. ఈ మేరకు ముందుగా రాష్ట్ర శాసనసభ తీర్మానం చేయాలని విజ్ఞప్తి చేశారు. సభ అనంతరం పేద మత్స్యకార మహిళలకు సంఘం ఆధ్వర్యంలో కార్పొరేటర్ కొండబాబు దుప్పట్లు పంపిణీ చేశారు.

వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలి

వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్. శిబిరంలో సర్పంచ్

ప్రజాశక్తి -ఆనందపురం: గ్రామంలో అందించే వైద్య సేవలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ మహంతి వెంకటలక్ష్మి శివాజీ కోరారు. మండలంలోని కుసులవాడ గ్రామంలో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, గ్రామాల్లో ఇంటింటికీ వైద్యం అందించడం గొప్ప విషయమన్నారు. ఆనందపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ షేక్ షహనాజ్ సాధ్య ఆధ్వర్యంలో నిర్వహించే ఈ కార్యక్రమంలో సుమారు 83 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. బాలింతలు, మధుమేహం, రక్తపోటు ఉన్నవారికి పరీక్షలు జరిపారు. గర్భిణులకు ఈసీజీ పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారి ఇళ్లకు వెళ్లి పరీక్షించారు. అంగన్‌వాడీ, పాఠశాలలను సందర్శించి పిల్లలను తనిఖీచేశారు. ఈ కార్యక్రమంలో 104 వైద్యాధికారి డాక్టర్ ఆర్.మన్మోహన, సామాజిక ఆరోగ్య అధికారి పి.సాంబమూర్తి పంచాయతీ కార్యదర్శి ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

బిజెపి, వైసిపితో రాష్ట్రానికి ద్రోహం : బివి.రామ్

ప్రజాశక్తి -తగరపువలస : విభజిత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వాలు తీరని ద్రోహం చేస్తున్నాయని తెలుగు శక్తి అధ్యక్షులు బి.వి.రామ్ ఆరోపించారు. స్థానిక ప్రెస్ క్లబ్ లో సోమవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వకున్నా, విభజన చట్టంలోని ఏ ఒక్క హామీని అమలు చేయకున్నా సరే ఈ ప్రభుత్వం మౌనం దాల్చుతుందన్నారు. వైసిపికి బిజెపి అనుకూలమా, వ్యతిరేకమా అన్నది ఆ పార్టీ ఎంపీ జివిఎల్ నరసింహారావు స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. వైసిపి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై ఈ నెల 26 నుంచి ఉమ్మడి ఉత్తరాంధ్ర జిల్లాల్లో నియోజక వర్గాల వారీ ప్రజా చైతన్య యాత్ర నిర్వహించనున్నట్లు తెలిపారు.

ఘనంగా బాణాల పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి-సీతమ్మధార : జివిఎంసి ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు పుట్టినరోజు వేడుకలు ఉత్తర నియోజకవర్గం వైసిపి కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త కెకె రాజు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేక్ కటింగ్ చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకరరావు, కార్పొరేటర్లు పి.ఉషశ్రీ, ఆళ్ల లీలావతిశ్రీనివాస్, వి.ప్రసాద్, రెయ్యి వెంకటరమణ, చల్లా రజినిఈశ్వరరావు, కెవిఎన్ శశికళ, వార్డు అధ్యక్షులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు బాణాలకు శుభాకాంక్షలు తెలిపారు.

ఆటల పోటీల విజేతలకు బహుమతులు

ప్రజాశక్తి-ఉక్కునగరం : చిల్డ్రన్స్ డే సందర్భంగా విసిసి ఆధ్వర్యాన స్టీల్ జోన్‌లో పలు చోట్ల ఆటల పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో విజేతలకు రోటరీ క్లబ్, రోటరీ క్లబ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యాన సర్టిఫికెట్లు, బహుమతులు అందజేశారు. ఉక్కునగరం జోన్‌లో టౌన్‌షిప్, తోకాడ, దేశపాత్రునిపాలెం, గంట్యాడ, గంగవరంలో దాదాపుగా 300 మంది బాలలు ఈ పోటీలలో పాల్గొన్నారని వైజాగ్ చిల్డ్రన్స్ క్లబ్ కన్వీనర్ సుశీల తెలిపారు. రన్నింగ్, డ్రాయింగ్, ఖోఖో, త్రో బాల్, మ్యూజికల్ చైర్, లెమన్ అండ్ స్పూన్ తదితర పోటీలు నిర్వహించినట్లు చెప్పారు. మానసికంగా, శారీరకంగా ఆరోగ్యంగా ఎదిగేందుకు క్రీడలు దోహదపడతాయన్నారు. ఈ కార్యక్రమాన్ని సుమ, పుష్య, దివ్య, తనిష్క్, సంధ్య, రామకోటి, హేమంత్, కె.వరలక్ష్మి, పద్మ, శాంతి నిర్వహించారు.

ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు

ప్రజాశక్తి-యంత్రాంగం

సింహాచలం: సింహాచలం గ్రంథాలయంలో సోమవారం గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు కార్యక్రమాలు నిర్వహించారు. వార్డు కార్పొరేటర్ పీవీ నరసింహం ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గ్రంథాలయానికి వచ్చి పుస్తక పఠనం చేయడం ద్వారా విజ్ఞానం సొంతమవుతుందన్నారు. గ్రంథాలయ అధికారి నరసింహ మాట్లాడుతూ, గ్రంథాలయానికి స్థలాన్ని దానం చేసిన దాసరి సోమరాజు, దాసరి సన్యాసిని గుర్తు చేశారు. అనంతరం వారం రోజులపాటు నిర్వహించిన పోటీలలో విజేతలకు కార్పొరేటర్ ద్వారా బహుమతుల అందజేశారు. ఈ కార్యక్రమంలో రీడర్స్ ఫోరం అధ్యక్షులు బిబి రాజేంద్రప్రసాద్, స్థానిక నాయకులు వెంకటరమణ, నరసింహరాజు, పాఠకులు పాల్గొన్నారు.

కంచరపాలెం : మాధవదార హైస్కూల్‌లో మహాత్మా గాంధీ, అంబేద్కర్ విగ్రహాలకు ఉత్తర నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త కెకె.రాజు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం చిత్రలేఖనం, వ్యాసరచన, క్విజ్, క్రీడా పోటీల్లో విజేతలుకు అవార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ వరుదు కల్యాణి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొండా రమాదేవి, కొండా రాజీవ్‌గాంధీ, డిప్యూటీ ఫ్లోర్‌లీడర్ అల్లు శంకరరావు, కార్పొరేటర్లు వావిలపల్లి ప్రసాద్, రెయ్యి వెంకటరమణ, జిల్లా గ్రంథాలయ సంస్థ సిబ్బంది, మాధవధార హైస్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

ములగాడ : సెయింట్ ఆన్స్‌లో గ్రంథాలయ వారోత్సవాల ముగింపులో డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిస్టర్ ప్రేమకుమారి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. గ్రంథాలయాల వల్ల విజ్ఞానం పెరుగుతుందని, పరిశోధనలు బలోపేతం అవుతాయని తెలిపారు. వారోత్సవాలను ఘనంగా నిర్వహించిన గ్రంథాలయాధికారి జి.శిరీషను అభినందించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సిస్టర్ జానీస్, జాతీయ సేవా పథకం సీనియర్ ప్రోగ్రాం అధికారి వై.అనసూయదేవి, జిల్లా ప్రోగ్రాం అధికారి ఇపిఎస్.భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

గడువులోగా పన్నులు చెల్లించాలి

ప్రజాశక్తి -భీమునిపట్నం : జివిఎంసి ఒకటో జోన్ పరిధిలో ఆస్తి, ఖాళీ స్థలం, కుళాయి పన్నులు, యూజర్ చార్జీలు, ఇతర రుసుములను నిర్ణీత గడువులోగా చెల్లించాలని జోనల్ కమిషనర్ ఎస్.వెంకటరమణ కోరారు. గడువు లోగా చెల్లించకుంటే బకాయిలపై 2 శాతం వడ్డీ విధిస్తామని స్పష్టం చేశారు. జప్తు నోటీసులు సైతం జారీ చేసి, తాగు నీటి కుళాయి కనెక్షన్లు తొలగిస్తామని పేర్కొన్నారు.

ఎయులో ఆచార్య బిఆర్.రావు జయంతి

ప్రజాశక్తి-విశాఖపట్నం : ఆంధ్రవిశ్వవిద్యాలయం భౌతిక శాస్త్ర విశ్రాంత ఆచార్యులు బి.రామచంద్రరావు జయంతిని ఆ విభాగంలో నిర్వహించారు. ముందుగా విభాగం వద్ద ఏర్పాటు చేసిన బి.ఆర్.రావు విగ్రహానికి రెక్టార్ ఆచార్య కె.సమత, రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్ లు పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆచార్య కె.సమత మాట్లాడుతూ భౌతిక శాస్త్ర విభాగ ప్రతిష్టను ఇనుమడింప చేయడంలో బి.ఆర్. రావు కృషి నిరుపమానమన్నారు.

ఎన్విరాన్‌మెంటల్ ఆడిట్‌లో సెవెన్ గోల్డెన్ స్టార్ రేటింగ్

ప్రజాశక్తి-విశాఖపట్నం : ఆంధ్రవిశ్వవిద్యాలయానికి ఎన్విరాన్‌మెంటల్ ఆడిట్‌లో సెవెన్ గోల్డెన్ స్టార్ రేటింగ్ లభించింది. దీనికి సంబంధించిన సర్టిఫికెట్‌ను వీసీ ఆచార్య ప్రసాద రెడ్డికి ఐక్యూఎసి సమన్వయకర్త ఆచార్య డి.లలిత భాస్కరి అందజేశారు. విశ్వవిద్యాలయంలో నీరు, వ్యర్థజలాల నిర్వహణ, ఇంధన వనరులు, పునరుత్పాదక ఇంధన వనరులు, గాలి నాణ్యత, వ్యర్థాల నిర్వహణ తదితర అంశాలను పరిశీలించి, పరిగణలోనికి తీసుకుని ఈ గుర్తింపును అందించారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

సిసి రోడ్లు, డ్రెయిన్ల పనులకు శంకుస్థాపన చేస్తున్న కెకె.రాజు

ప్రజాశక్తి-యంత్రాంగం

కంచరపాలెం : జివిఎంసి 49వ వార్డు పరిధి కొండవాలు ప్రాంతం సింగరాయిమెట్ట వద్ద రూ.20 లక్షలతో రిటైనింగ్ వాల్, సీసీ రోడ్లు, డ్రెయిన్లు తదితర పలు అభివృద్ధి పనులకు వార్డు కార్పొరేటర్ అల్లు శంకరరావు ఆధ్వర్యంలో ఉత్తర నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త కెకె.రాజు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో డిఇ భరణికుమార్, ఎఇ అర్చన, డైరెక్టర్ ఎన్.రవికుమార్, ఆదిరెడ్డి శ్రీను, చంద్ర శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఎఫ్‌సిఐ పార్క్ అభివృద్ధి పనులకు శంకుస్థాపన

53వ వార్డు పరిధి ఎఫ్‌సిఐ పార్కు అభివృద్ధి పనులకు వార్డు కార్పొరేటర్ బర్కత్ అలీ సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎఫ్‌సిఐ పార్క్ రిటైనింగ్ వాల్ మరమ్మత్తులు, పెయింటింగ్‌కు వార్డు అభివృద్ధి నిధులు రూ.6 లక్షలు మంజూరైనట్లు తెలిపారు.

51వార్డులో..

మాధవధార : జివిఎంసి 51వ వార్డు పరిధి అంబేద్కర్ కాలనీలో రూ.20 లక్షలతో సీసీ రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణ పనులకు వార్డు కార్పొరేటర్ రెయ్యి వెంకటరమణ ఆధ్వర్యాన ఉత్తర నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త కెకె.రాజు శంకుస్థాపన చేశారు.

50వ వార్డులో...

జివిఎంసి 50వ వార్డు పరిధి మాధవధారలో రూ.20 లక్షలతో సీసీ రోడ్లు, డ్రెయిన్లు, కల్వర్టులు తదితర అభివృద్ధి పనులకు వార్డు కార్పొరేటర్ వావిలపల్లి ప్రసాద్ ఆధ్వర్యంలో కెకె.రాజు శంకుస్థాపన చేశారు.

ఈ కార్యక్రమాల్లో డిఇ భరణి కుమార్, ఎఇ అర్చన, పైడి శ్రీను, విశ్వనాధరాజు, పైడి ప్రతాప్, ప్రసన్నరెడ్డి, దమయంతి, వసంతల అప్పారావు, వరలక్ష్మి, లక్ష్మణ్, నూకరాజు, శ్యామ్, రాణి, గణేష్, రెడ్డి, మోహన్ రావు, రాజేశ్వరరావు, శంకర్, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకరరావు, బగాతి విజయ్, పి.అప్పారావు మాస్టర్, సోని, సరస, రాంబాబు, దమయంతి, శివాజీ, ఆదిరెడ్డి శ్రీను, శివరాంప్రసాద్, సూర్య, చంద్రమౌళి, చందురెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఎఫ్‌సిఐ పార్కు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న బర్కత్ఆలీ

విమ్స్‌ను సందర్శించిన లక్ష్మీనారాయణ

ప్రజాశక్తి - ఆరిలోవ : విమ్స్ ఆసుపత్రిని సిబిఐ మాజీ జాయింట్ డైరెక్టర్ వివి.లక్ష్మీనారాయణ సోమవారం సందర్శించారు. విమ్స్ ఆర్ఎంఒ డాక్టర్ హరికృష్ణతో కలిసి రోగుల ఒపి, అత్యవసర విభాగం, ఐసియు, ఇన్‌పేషెంట్ వార్డులతో పాటు విమ్స్ పరిసరాలను పరిశీలించారు. వార్డుల్లో రోగులతో మాట్లాడారు. వైద్య సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం విలేకర్లతో మాట్లాడుతూ, విమ్స్ ఆసుపత్రి హైదరాబాద్ నిమ్స్ తరహాలో ఉందన్నారు. విశాఖ వాసులతో పాటు ఉత్తరాంధ్ర ప్రజలకు విమ్స్ ఆసుపత్రి ఒక మంచి ఆరోగ్య కేంద్రంగా ఉంటుందని చెప్పారు. పూర్తి స్థాయిలో వైద్యుల కొరతను తీరిస్తే కార్పొరేట్ ఆసుపత్రికి ధీటుగా ఉంటుందన్నారు. ఇక్కడకు మెడికల్, నర్సింగ్ కళాశాలలు వస్తే మంచి ఆరోగ్య కేంద్రంగా నిలుస్తుందని పేర్కొన్నారు. 2,500 మంది సామర్థ్యం ఉన్న విమ్స్‌కు ప్రస్తుతం 400 మంది మాత్రమే ఒపికి వస్తున్నట్లు తెలిపారు. జెడి ఫౌండేషన్ తరపున తమ వంతు సహాయ సహకారాలు అందించేందుకు సిద్ధంగా ఉన్నట్టు తెలిపారు. ఈ సందర్శనలో జెడి ఫౌండేషన్ కన్వీనర్ ప్రియాంకారావు దండి, కో-ఆర్డినేటర్ జగన్ మురారీ పాల్గొన్నారు.

వైద్యులతో మాట్లాడుతున్న లక్ష్మీనారాయణ

'ఉత్తరం'లో గ్రీవెన్స్

ప్రజాశక్తి-సీతమ్మధార : ఉత్తర నియోజకవర్గంలో ప్రజల సమస్యల పరిష్కారానికి నియోజకవర్గం వైసిపి సమన్వయకర్త కెకె రాజు సోమవారం గ్రీవెన్స్ నిర్వహించారు. నియోజకవర్గానికి చెందిన పలువురు కార్యాలయానికి వచ్చి సమస్యలతో కూడిన వినతిపత్రాలను కెకె.రాజుకు అందించారు. ఆ వినతులను పరిశీలించి అధికారులతో మాట్లాడి కొన్నింటిని వెంటనే పరిష్కరించారు. మరికొన్నింటిని సంబంధిత అధికారులకు రిఫర్ చేసి త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకరరావు, కార్పొరేటర్లు కె.అనీల్‌కుమార్‌రాజు, పి.ఉషశ్రీ, ఆళ్ల లీలావతిశ్రీనివాస్, వి.ప్రసాద్, రెయ్యి వెంకటరమణ, చల్లా రజినిఈశ్వరరావు, కెవిఎన్ శశికళ, వార్డు అధ్యక్షులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మౌలిక సదుపాయాల కల్పనకు కృషి

ప్రజాశక్తి -గాజువాక : వార్డులో మౌలిక సదుపాయాల కల్పనకు కృషిచేస్తున్నట్లు 74వ వార్డు కార్పొరేటర్ తిప్పల వంశీ రెడ్డి తెలిపారు. వార్డు పరిధిలో కోనవానుపాలెం కమ్యూనిటీ హాల్ ప్రహరీ నిర్మాణానికి సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వార్డులో పెండింగ్ సమస్యలన్నింటినీ పూర్తిచేస్తానన్నారు. రోడ్లు, కాలువలతోపాటు మరిన్ని అభివృద్ధి పనులు చేస్తామని చెప్పారు

సనపల అప్పలస్వామి సంతాప సభ

సంతాప సభలో మాట్లాడుతున్న కార్పొరేటర్ ప్రసాద్

ప్రజాశక్తి- మాధవధార : ఇటీవల గుండెపోటుతో మరణించిన శ్రీ మాధవ యువజన సమాజం మాజీ కార్యదర్శి సనపల అప్పలస్వామి సంతాప సభను శ్రీ మాధవ యువజన సమాజం గ్రంథాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి 50వ వార్డు కార్పొరేటర్ వావిలపల్లి ప్రసాద్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో శ్రీ మాధవ యువజన సమాజం కన్వీనర్ సనపల రామ్‌గోపాలరావు, సహాయ కన్వీనర్ పప్పల రామచంద్రరావు, సమాజం కమిటీ సభ్యులు, ఆయన కుటుంబ సభ్యులు, అంతర్జాతీయ మానవ హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు పప్పల రామ్మోహనరావు పాల్గొని నివాళులర్పించారు.

జోగేశ్వరరావుకు ఎయు డాక్టరేట్

ప్రజాశక్తి-గాజువాక: గాజువాక ప్రాంతానికి చెందిన మత్స్యకార యువకుడు బైబిల్ జోగేశ్వరరావు ఆంధ్ర విశ్వవిద్యాలయం డాక్టరేట్ పొందారు. కంప్యూటర్ సైన్స్, సిస్టమ్స్ ఇంజినీరింగ్ విభాగం నుంచి ఈ డాక్టరేట్ లభించింది. ఆచార్య మద్దాల సురేంద్ర ప్రసాద్‌బాబు, ఆచార్య ప్రజ్ఞ బోడపాటి పర్యవేక్షణలో "ప్రిడిక్టివ్ అనలటిక్స్, డేటా మైనింగ్ టెక్నిక్స్ ఉపయోగించి మ్యానుఫ్యాక్చరింగ్ ఇండస్ట్రీకి బిగ్ డేటా, ఇఆర్‌పి అప్లికేషన్ అంశంపై చేసిన పరిశోధనకు జోగేశ్వరరావుకు గౌరవ డాక్టరేట్ లభించింది. జోగేశ్వరరావుకు ఎయు విసి ఆచార్య ప్రసాద్‌రెడ్డి డాక్టరేట్‌ను అందజేశారు. తండ్రి బైబిల్ అప్పలస్వామి, కుటుంబ సభ్యులు, స్నేహితులు, గాజువాక, ఎర్రముక్కాం గ్రామ ప్రజలు జోగేశ్వరరావుకు అభినందనలు తెలియజేశారు.

బిసిలు ఉన్నత శిఖరాలకు ఎదగాలి

ప్రజాశక్తి-సీతమ్మధార : బీసీ కులస్తులు సామాజికంగా, రాజకీయంగా ఉన్నత శిఖరాలకు ఎదగాలని బిసి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సొంటి నాగరాజు అన్నారు. గ్రంథాలయంలో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో బీసీ కులస్తులు అధికంగా ఉన్నారని, వారు ఓట్లుతో అగ్రకులస్తులు రాజకీయంగా ఎదుగుతున్నారని తెలిపారు. బీసీ కులస్తులు రాజకీయాల్లో రాణించాలని, యువత ముందుకు రావాలని సూచించారు. అనంతరం బీసీ సంక్షేమ సంఘం విశాఖపట్నం అధ్యక్షునిగా పోతు బంతి హరికృష్ణను నియమిస్తూ నియామకపత్రం అందజేశారు. ఈ సందర్భంగా హరికృష్ణ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన బీసీ సంఘం రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. బీసీ కులస్తులందరినీ కలుపుకుని ముందుకు వెళ్తానన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి ఈస్ట్ యూత్ జనరల్ సెక్రెటరీ పీల ప్రేమ్, బీసీ సెల్ నాయకులు రంగనాథం పాల్గొన్నారు.

నేవీ నిర్వాసితుల సమస్యలపై నిర్లక్ష్యం తగదు

ఐద్వా జిల్లా అధ్యక్షులు మాణిక్యం

ధర్నాలో మాట్లాడుతున్న ఐద్వా జిల్లా అధ్యక్షులు మాణిక్యం

ప్రజాశక్తి - రాంబిల్లి

నేవీ నిర్వాసితుల సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదని ఐద్వా జిల్లా అధ్యక్షులు వి.మాణిక్యం అన్నారు. నేవల్ బేస్ నిర్వాసితులు నేవీ మెయిన్ గేట్ ముందు చేపట్టిన ఆందోళన సోమవారం నాటికి 22వ రోజుకు చేరింది. ఈ ఆందోళన శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపిన మాణిక్యం మాట్లాడుతూ నేవీ నిర్మాణం కోసం నిర్వాసితులైన మత్స్యకారులు, రైతులు, గొర్రెల మేకలు పెంపకం దారులు, కల్లుగీత కార్మికులు, వ్యవసాయ కూలీలు నేడు వనుల్లేక ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. శారద, వరాహ నదులపై ఆధారపడి జీవించే మత్స్యకారులను అడ్డుకుంటుంటే ప్రభుత్వాలు, అధికారులు ఏం చేశారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. గతంలో జీవోలు, హామీలిచ్చిన ప్రభుత్వాలు, అధికారులే వాటిని అమలు చేయడంలో నిర్లక్ష్యం వహించడం దారుణమన్నారు. మగవారిని ఒకలాగా, ఆడవారిని ఒకలాగా గుర్తించి అన్యాయమన్నారు. ప్రాజెక్ట్ వచ్చి 17 సంవత్సరాలు అవుతున్నా నేవీ నిర్వాసితుల సమస్యలు పరిష్కరించకపోవడం దుర్మార్గమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు, అధికార యంత్రాంగం, నేవీ అధికారులు చిత్తశుద్ధితో వ్యవహరించి నిర్వాసితుల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం ధర్నా శిబిరంలో జరిపి, మత్స్యకారులు జరుగుతున్న అన్యాయంపై అన్ని గ్రామాల పెద్దలు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎనిమిది గ్రామాల ప్రజాప్రతినిధులు, వేలాది మంది నిర్వాసితులు పాల్గొన్నారు.

శారదా నదిలో విద్యార్థి గల్లంతు

లోవరాజు (ఫైల్‌ఫొటో)

ప్రజాశక్తి-చోడవరం : మండలంలో ముద్దుర్తి సంగమేశ్వర ఆలయం వద్ద శారదా నదిలో అనకాపల్లి మండలం బట్లల పూడికి చెందిన కె.లోవరాజు అనే విద్యార్థి సోమవారం గల్లంతయ్యాడు. కార్తీక సోమవారం కావడంతో లోవరాజు తోటి స్నేహితులతో కలిసి సంగమేశ్వర ఆలయం వద్ద పిక్నిక్‌కు వచ్చారు. లోవరాజు నదిలోకి దిగడంతో గల్లంతయ్యాడు. తోటి స్నేహితులు ఇచ్చిన సమాచారం మేరకు సిఐ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పోలీసులు, రెవెన్యూ, ఫైర్ సిబ్బంది నదిలో గాలింపు చర్యలు చేపట్టారు. అయినా ఆచూకీ లభ్యం కాలేదు.

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతాంగాన్ని ఆదుకోవాలి

ప్రజాశక్తి-అనకాపల్లి : అప్పుల ఊబిలో కూరుకుపోతున్న రైతాంగాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని టిడిపి అనకాపల్లి పార్లమెంటరీ నియోజకవర్గం మీడియా కోఆర్డినేటర్ కొణతాల వెంకటరావు సోమవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల రైతు వ్యతిరేక విధానాల వల్ల వ్యవసాయం సంక్షోభంలోకి వెళ్ళిందన్నారు. వ్యవసాయ అనుబంధ రంగాలపై ఆధారపడ్డ వారి కుటుంబాలు సైతం వీధిన పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎరువులు విత్తనాలు వంటి ధరలు విపరీతంగా పెరిగాయన్నారు. కౌలు రైతుల పరిస్థితి మరింత దయనీయంగా మారిందని, వారికి ప్రభుత్వాల నుంచి ఎటువంటి ఆర్థిక సహాయం, సంక్షేమ పథకాలు అమలు చేయడం లేదని పేర్కొన్నారు. కౌలు రైతులకు భూ యజమాని సంతకంతో నిమిత్తం లేకుండా గుర్తింపు కార్డులు ఇవ్వాలని, పీఎం కిసాన్, రైతు భరోసా, సంక్షేమ పథకాలు అందించాలని డిమాండ్ చేశారు.

సదరం సర్టిఫికెట్లను పరిశీలిస్తున్న అధికారులు

సదరం సర్టిఫికెట్ల పరిశీలన

ప్రజాశక్తి-వడ్డాది : బుచ్చయ్యపేట మండలం మంగళపురం సచివాలయం పరిధిలో ఉన్న వికలాంగుల సదరం సర్టిఫికెట్లను ఇఒపిఆర్‌డి ఓ.విజయలక్ష్మి సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మంగళపురం సచివాలయ పరిధిలో 40 మంది వికలాంగులు సదరం సర్టిఫికెట్ల గురించి దరఖాస్తులు చేసి ఉన్నారని తెలిపారు. వాటిని కొంతవరకు సర్టిఫికెట్లు పరిశీలించామని, మిగిలిన వాళ్ళు అందుబాటులో లేరని, వాటిని మరో రోజు పరిశీలిస్తామని తెలిపారు. ఆమె వెంట సచివాలయ కార్యదర్శి గిరి, వెల్ఫేర్ అసిస్టెంట్ తదితరులు ఉన్నారు.

దిబ్బిడిలో 'ఉపాధి హామీ' గ్రామ సభ

ప్రజాశక్తి -బుచ్చయ్యపేట : మండలంలోని దిబ్బిడి గ్రామంలో సోమవారం ఉపాధి హామీ సోషల్ ఆడిట్ గ్రామసభను నిర్వహించారు. 2020-21, 2021-22 సంవత్సరాల్లో గ్రామంలో నిర్వహించిన ఉపాధి హామీ పనులపై సోషల్ ఆడిట్ నిర్వహించారు. ఎస్ఆర్పి యం.గోవింద్ ఆధ్వర్యంలో డిఆర్పి జి.సతీష్ తదితరులు గ్రామంలో జరిగిన ఉపాధి పనులు కూలీలకు జమ అయిన నగదు తదితర వివరాలను పరిశీలించారు. గ్రామసభలో నివేదికను చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పెదిరెడ్ల మాణిక్యం, పంచాయతీ కార్యదర్శి రాధా రాణి, గ్రామస్తులు పాల్గొన్నారు.

గ్రామ సభలో పాల్గొన్న దిబ్బిడి గ్రామస్తులు

ఎన్‌సిసి క్యాంపునకు రొంగలి అరుణ్ ఎంపిక

ప్రజాశక్తి-అచ్యుతాపురం

స్థానిక ప్రశాంతి పాలిటెక్నిక్ కళాశాలలో డిప్లొమా మెకానికల్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న రొంగలి అరుణ్ విశాఖపట్టణం ఈస్ట్రన్ నేవల్ కమాండెంట్‌లో జరగనున్న ఎన్‌సిసి అటాచ్‌మెంట్ క్యాంప్-2022కు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు తెలిపారు. ఈ నెల 22 నుంచి డిసెంబర్ 2వ తేదీ వరకు జరగనున్న ఈ క్యాంపులో ప్రతిభ కనబర్చిన వారు డిసెంబర్ 4న నేవీ డేలో జరిగే విన్యాసాల్లో పాల్గొంటారని పేర్కొన్నారు. స్విమ్మింగ్ కేటగిరీలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన అరుణ్ ఈ క్యాంపునకు ఎంపికవడం పట్ల ప్రశాంతి విద్యాసంస్థల చైర్మన్ దర్మిరెడ్డి ప్రసాద్ అభినందనలు తెలిపారు.

ధాన్యం సేకరణకు పక్కా ఏర్పాట్లు

కలెక్టర్ రవి పఠాన్ శెట్టి ఆదేశం

ప్రజాశక్తి-అనకాపల్లి

జిల్లాలో ధాన్యం కొనుగోలు, సేకరణకు పక్క ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ రవి పఠాన్ శెట్టి అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో సోమవారం ధాన్యం కొనుగోలు సేకరణ కమిటీతో కలెక్టర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి పంట సాగు విస్తీర్ణం, దిగుబడిని అంచనా వేసే తూనిక, ధాన్యం నాణ్యత పరీక్ష యంత్రాలు, గోనె సంచులు, రవాణా గూర్చి ఇప్పుడు నుంచే ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జెసి కల్పనా కుమారి, పౌరసరఫరాల జిల్లా మేనేజర్, డిఆర్‌డిఏ పిడి లక్ష్మీపతి, జిల్లా సహకార అధికారి, రవాణా, వ్యవసాయ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఎపి ఎన్‌జిఒ ఎన్నికలు న్యాయబద్ధంగా నిర్వహించాలి

ప్రజాశక్తి-అనకాపల్లి

ఏపీ ఎన్జీవో అనకాపల్లి తాలూకా యూనిట్ ఎన్నికలు న్యాయబద్ధంగా నిర్వహించాలని సభ్యులు జమ్మూ శ్రీనివాసరావు, సంఘం శివ, ప్రేమ కుమారి, యాళ్ల కృష్ణ సోమవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. పాత కార్యవర్గం గడువు ఈ నెలాఖరుతో ముగుస్తున్నందున, ఎన్నికల నియమ నిబంధనల ప్రకారం కొత్త ఓటర్లను చేర్చుకొని ఓటర్ల జాబితా తయారు చేయాల్సి ఉందన్నారు. ప్రస్తుత పాలకవర్గం కొత్త సభ్యులను చేర్చుకోకుండా, మెంబర్ షిప్ తీసుకున్న కొంతమందికి రసీదులు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. పాత పాలక వర్గమే తిరిగి ఎన్నికైనట్లు బూటకపు రికార్డులు సృష్టించి మోసగిస్తున్నారని, దీనిపై ఏపీ ఎన్జీవో జేఏసీకి ఫిర్యాదు చేయనున్నట్లు పేర్కొన్నారు.

స్పందన దరఖాస్తుల పరిష్కారం వేగవంతం

ప్రజల సమస్యలు వింటున్న కలెక్టర్ రవి పఠాన్‌శెట్టి

ప్రజాశక్తి-అనకాపల్లి

స్పందన కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను వేగవంతంగా పరిష్కారం చేయాలని కలెక్టర్ రవి పఠాన్ శెట్టి అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో సోమవారం జరిగిన స్పందన కార్యక్రమంలో ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్జీదారులకు జవాబులు స్పష్టంగా ఇవ్వాలన్నారు. అర్జీదారులకు ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. కాగా స్పందన కార్యక్రమానికి 155 దరఖాస్తులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో జెసి కల్పనా కుమారి, డిఆర్ఓ వెంకటరమణ పాల్గొన్నారు.

ఎస్పీ కార్యాలయంలో 28 ఫిర్యాదులు

అనకాపల్లి ఎస్పీ కార్యాలయంలో సోమవారం జరిగిన స్పందన కార్యక్రమానికి 28 ఫిర్యాదులు వచ్చాయి. ఈ సందర్భంగా ఎస్పీ గౌతమి శాలి ఫిర్యాదుదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. చట్ట పరిధిలో సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

పోగొట్టుకున్న మొబైల్స్ రాబట్టేందుకు చర్యలు

పేద మధ్యతరగతి, ఇతర వర్గాల వారు పోగొట్టుకున్న మొబైల్ ఫోన్‌లను తిరిగి రాబట్టుకునే కార్యక్రమానికి ఎస్పీ గౌతమి శాలి శ్రీకారం చుట్టారు. అనకాపల్లి జిల్లా పోలీస్ వాట్సాప్ నెంబర్ 9505200100 తక్షణమే హాయ్ టైప్ చేయడం ద్వారా ఈ సేవలు పొందవచ్చని తెలిపారు.

చంద్రబాబు.. అబద్ధాల పుట్ట

ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ

మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ

ప్రజాశక్తి - చోడవరం

రాష్ట్ర అభివృద్ధిపై మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పచ్చి అబద్ధాలు మాట్లాడుతున్నాడని ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ విమర్శించారు. స్థానిక వైసిపి కార్యాలయంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పరిపాలన వికేంద్రీకరణతో రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి యోచిస్తున్నారని తెలిపారు. దీనికి విరుద్ధంగా కర్నూల్‌లో హైకోర్టు నిర్మించాలని తానే ప్రతిపాదించినట్లు చంద్రబాబు చెప్పుకోవడం విడ్డూరమన్నారు. రాయలసీమ ప్రాంతం వారు ఉత్తరాంధ్ర వచ్చి రౌడీల్లా ప్రవర్తిస్తున్నారని ఇక్కడ చెబుతూ, రాయలసీమలో మాత్రం అభివృద్ధి నేనే చేశానని చెప్పడం ఏమిటని ప్రశ్నించారు. చంద్రబాబు రెండు నాలుకల ధోరణి విడనాడాలని హితవుపలికారు. వైసిపి ప్రభుత్వం రాష్ట్రంలో 30 లక్షల మంది పేదలకు ఇళ్ల పట్టాలు ఇచ్చిందని, లక్ష 75 వేల కోట్ల రూపాయలు సంక్షేమ పథకాల ద్వారా నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకి జమ చేసిందని తెలిపారు. వీటిని చూడలేని టిడిపి ప్రభుత్వంపై బురదజల్లుతోందని ఆరోపించారు. టిడిపికి కాలం చెల్లిందని పేర్కొన్నారు.

గ్రావెల్ అక్రమ తవ్వకాలపై కలెక్టర్‌కు ఫిర్యాదు

ప్రజాశక్తి-అచ్యుతాపురం : మండలంలోని మడుతూరులో గ్రావెల్ అక్రమ తవ్వకాలపై జనసేన నాయకులు ఎం.శ్రీవేణి సోమవారం జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. అధికారులు అధికార పార్టీ నాయకుల అండతోనే ఈ తవ్వకాలు సాగుతున్నాయని ఆమె పేర్కొన్నారు. అక్రమ గ్రావెల్ తవ్వకాలపై విచారించి, చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు.

శంకుస్థాపన చేస్తున్న సర్పంచ్ కోన అరుణ

డ్రెయినేజీ నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి - కశింకోట : మండలంలోని జట్టపురెడ్డి తుని గ్రామంలో రూ.20 లక్షలతో డ్రైనేజీ నిర్మాణానికి ఆ గ్రామ సర్పంచ్ కోన అరుణ సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి గుడివాడ అమర్నాథ్ గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఇచ్చిన వాగ్దానం మేరకు ఈ పనులు చేపట్టినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కోన నాగేశ్వరరావు, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ పావని, గ్రామ ఉపసర్పంచ్ సేనాపతి లలితా నారాయణరావు, పాల సంఘం మాజీ అధ్యక్షులు కోన వీర వెంకట సత్యనారాయణ, డైరెక్టర్లు శివరాత్రి నూకరాజు, ఊడి వెంకటలక్ష్మి, కొంఢ్ర నాగబాబు, గొంతిన లోకేశ్వరరావు, మజ్జి గణేష్, స్కూల్ కమిటీ చైర్మన్ సేనాపతి బాబురావు, మునగపాక గోవింద్ పాల్గొన్నారు.

కిటకిటలాడిన శైవ క్షేత్రాలు

ప్రజాశక్తి- అనకాపల్లి : కార్తీక మాసం నాలుగవ సోమవారం సందర్భంగా పట్టణంలోనే పలు శైవ క్షేత్రాలు భక్తులతో కిటకిటలాడాయి. పట్టణంలోని కాశీ విశ్వేశ్వర ఆలయం, భోగలింగేశ్వర ఆలయం, సిద్ధి లింగేశ్వర ఆలయం, ఉమా రామలింగేశ్వర స్వామి దేవస్థానం, వడ్డీ ఆలయాల వద్ద తెల్లవారుజామున 4 గంటల నుంచి భక్తులు క్యూలైన్లో నిల్చున్నారు. స్వామివారికి క్షీరాభిషేకాలు, ప్రత్యేక అభిషేకాలు, ధ్వజస్తంభానికి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

బుచ్చయ్యపేట : కార్తీకమాసం ఆఖరి సోమవారం కావడంతో మండలంలోని శివాలయాలకు భక్తుల పోటెత్తారు. దిబ్బిడి, రాజాం బుచ్చయ్యపేట, గున్నంపూడి, సీతయ్యపేట, తదితర గ్రామాల్లోని ఆలయాలకు తెల్లవారుజామున నాలుగు గంటలకే భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

వరి రైతుల్లో ఆందోళన

ప్రజాశక్తి -బుచ్చయ్యపేట : అల్పపీడనం నేపథ్యంలో వాతావరణంలో మార్పులు చోటుచేసుకుని వర్షాలు కురిసే సూచనలు కనిపిస్తుండడంతో వరి రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. మండలంలోని పలు గ్రామాల్లో వేలాది ఎకరాల్లో వరి పంట పండింది. నేడో రేపో కోతల కోయడానికి అనుగుణంగా పంట ఉండడంతో తుఫాన్ హెచ్చరికలతో రైతులు ఆందోళన చెందుతున్నారు. మండలంలోని నీలకంఠాపురం, తురకలపూడి, రాజాం, బుచ్చయ్యపేట, గున్నెంపూడి తదితర గ్రామాల్లో వరి పంట కోతలకు సిద్ధంగా ఉంది. గతంలో సైతం పంట చేతికొచ్చిన సమయంలో వర్షాలు కురవడంతో పంటలు నీటి పాలు కావడంతో ఒక్కో ఎగరాకి రూ.20వేలు నుంచి రూ.25వేలు వరకు పెట్టుబడి వృథాగా పోయిందని రైతులు వాపోయారు. ఈ ఏడాది సైతం పంట చేతికి వస్తుందో లేదో అని రైతులు ఆందోళన చెందుతున్నారు.

ఘనంగా త్రినాథులస్వామి కల్యాణోత్సవం

ప్రజాశక్తి- అనకాపల్లి : మండలంలోని కొండు పాలెం గ్రామంలో త్రినాథుల స్వామి కల్యాణోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా మండల పరిషత్ అధ్యక్షులు గొర్లి సూరిబాబు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్ సభ్యులు బోండా అప్పలరాజు, గనిరెడ్డి శ్రీరామ్, కోడూరు సర్పంచ్ సేనాపతి శ్రీనివాస్, గనిరెడ్డి బుజ్జి తదితరులు పాల్గొన్నారు.



పూజలు చేస్తున్న ఎంపిపి గొర్లె సూరిబాబు

మంత్రి అమర్‌నాథ్ అవినీతిలో నెంబర్ వన్

మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ

ప్రజాశక్తి-అనకాపల్లి

రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ అవినీతిలో రాష్ట్రంలోనే నెంబర్ వన్ స్థానంలో ఉన్నారని మాజీ ఎమ్మెల్యే, టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి పీలా గోవింద సత్యనారాయణ ఆరోపించారు. సోమవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఎన్టీఆర్ జిల్లా ఆసుపత్రి అభివృద్ధిపై సమాధానం చెప్పలేక మంత్రి తమ సవాళ్లను స్వీకరించలేకపోతున్నాడని ఎద్దేవా చేశారు. ఆసుపత్రిలో అడుగడుగున అవినీతి రాజ్యమేలుతుందని, వైసిపి నాయకులకు సూపరింటెండెంట్ కీలుబొమ్మగా మారారని విమర్శించారు. మంత్రికి పేదల ఆరోగ్యం కన్నా కమీషన్ల పైనే శ్రద్ధ ఎక్కువన్నారు. డీజిల్, మందులు, కాంట్రాక్టు కార్మికుల జీతాల్లో కూడా కమీషన్లు తీసుకుంటున్నారని ఆరోపించారు. ఇంత అవినీతి జరుగుతున్నా, దీనిపై విజిలెన్స్, ఏసీబీ, కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లినా వారు ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు. ఈ సమావేశంలో టిడిపి నాయకులు మళ్ల సురేంద్ర, పోలవరపు త్రినాథ్, పచ్చికూర రాము, తలారి కాశి నాయుడు, సిదిరెడ్డి శ్రీనివాసరావు, సిరసపల్లి సన్యాసిరావు, కాండ్రేగుల సతీష్, నందారపు సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

ఫ్యామిలీ ఫిజీషియన్‌తో మెరుగైన వైద్య సేవలు

వృద్ధురాలికి వైద్య పరీక్షలు చేస్తున్న వైద్య సిబ్బంది

ప్రజాశక్తి -వడ్డాది

ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమంతో గ్రామాల్లో మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయని బుచ్చయ్యపేట మండలం, గంటి కొరళం గ్రామ సర్పంచ్ సరకాన గౌరమ్మ బాబురావు అన్నారు. గంటి కొరళం గ్రామంలో సోమవారం ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమం నిర్వహించారు. 104 వాహన మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రమేష్ అన్ని రకాల వ్యాధులకు చికిత్స అందించారు. రక్తహీనతల రోగులను, కిషోర బాలబాలికలను గుర్తించి వారికి అవగాహన కల్పించారు. అవసరాన్ని బట్టి ఐఎఫ్ఎ మాత్రలు పంపిణీ వేశారు. ఈ కార్యక్రమంలో శనివాడ నాయుడు బాబు, నడిపిల్లి ఉష రాణి, భూలోక నాయుడు, జాజిమొగ్గల దేముడమ్మ, వైద్య సిబ్బంది సుభాషిణి, అంగన్వాడీ కార్యకర్త సుశీల, ఆశ వర్కర్ కుమారి తదితరులు పాల్గొన్నారు

అచ్యుతాపురం : కుటుంబ వైద్య సేవలు సద్వినియోగం చేసుకోవాలని మండలంలోని నునపర్తి గ్రామ సర్పంచు చుక్క అనురాధ అన్నారు. గ్రామంలో సోమవారం కుటుంబ వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. వైద్య శిబిరానికి హాజరైన డాక్టర్ డి వెంకటరమణ డాక్టర్ వాసు 14 రకాల పరీక్షలు జరిపి, 63 రకాల మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సుమారు 120 మంది రోగులకు వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ మండల అధ్యక్షులు గొంప నరసింహనాయుడు, సిహెచ్ఓ వేణుగోపాల్, హెచ్ఎస్ ఎం.ఎరుకునాయుడు, ఎంఎల్‌హెచ్ పి నవ్య, హెచ్‌వి రాజేశ్వర్, డిఈఓ అనంతలక్ష్మి, ఎఎన్ఎం భావన, ఆశా వర్కర్లు, సచివాలయ సిబ్బంది, గ్రామ వాలంటీర్లు పాల్గొన్నారు.

గ్రంథాలయాల ద్వారా విజ్ఞానం

ప్రజాశక్తి-అనకాపల్లి : విద్యార్థులు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకొని తమ విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని జీవీఎంసీ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రుధిర రాణి అన్నారు. గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా స్థానిక శాఖ వీధి ప్రభుత్వ గ్రంథాలయం ఆధ్వర్యంలో విద్యార్థులకు క్విజ్, వ్యాసరచన, చిత్రలేఖనం, పద్యాలు, డ్యాన్స్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన 20 మంది విద్యార్థులకు ఆమె చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి కె.శ్రీనివాసరావు, ప్రోగ్రాం కన్వీనర్ బల్ల నాగభూషణం, ఉపాధ్యాయులు ఎస్‌కె హసీనా బేగం, ఉదయ్, సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

బహుమతులతో తాళ్లపాలెం గురుకుల విద్యార్థినులు

బుచ్చయ్యపేట : బుచ్చయ్యపేట శాఖ గ్రంథాలయంలో సోమవారం గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇటీవల మృతి చెందిన గ్రామ సర్పంచ్ సుంకర సూరిబాబు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారం రోజులుగా నిర్వహించిన పలు పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతుల ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సుంకర సత్యారావు, ఉపాధ్యాయులు ఓమ్మి అప్పారావు, గ్రంథాలయాధికారి కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం

కశింకోట : మండలంలోని తాళ్లపాలెం బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖన, క్విజ్, రంగోళి పోటీలు నిర్వహించారు. ఈ పోటీలు 13 మంది విద్యార్థులు గెలుపొందారు. వారికి శనివారం బహుమతి ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఎం.మాణిక్యం, గురుకుల గ్రంథాలయ అధికారి ఎం.భారతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పుచ్చసాగుకు పొలాన్ని సిద్ధం చేస్తున్న యువ రైతు

పుచ్చ సాగుపై యువ రైతుల ఆసక్తి

ప్రజాశక్తి -బుచ్చయ్యపేట

శీతల ప్రదేశాల్లో అధికంగా సాగయ్యే పుచ్చకాయల సాగుకు మండలంలోని పలు గ్రామాల్లో యువ రైతులు ఆసక్తి కనబర్చుతున్నారు. కొంతకాలంగా మండలంలోని బుచ్చయ్యపేట, చిన్నప్పన్నపాలెం, దిబ్బిడి, రాజాం, ఐతంపూడి, కెపి అగ్రహారం, కొండపాలెం, గున్నెంపూడి తదితర గ్రామాల్లో పుచ్చ సాగవుతుంది. కేవలం మూడు నెలల కాలానికి పంట చేతికొస్తుంది. ప్రస్తుతం ఖాళీగా ఉన్న మెట్ట భూములను కొంతమంది యువకులు వంద రోజులు కాలానికి కౌలుకు తీసుకొని పుచ్చ పంట సాగుకు సిద్ధమవుతున్నారు. ఒక్కో ఎకరానికి నీటి సౌకర్యాన్ని బట్టి రూ.6వేలు వరకు కౌలు చెల్లిస్తున్నారు. దుక్కులు దున్ని, పశువుల ఎరువులు కలుపుతూ బోదలను ఏర్పాటు చేశారు. పలు గ్రామాల్లో పుచ్చ విత్తనాలను నాటుతున్నారు. ఫిబ్రవరి నెలాఖరు నాటికి పంట చేతికొస్తుందని యువ రైతులు చేపడుతున్నారు. పుచ్చ సాగుపై అవగాహన ఉండి, సాగులో మెలకువలను పాటిస్తూ అప్రమత్తంగా ఉంటే అధిక దిగుబడితో పాటు అధికాదాయం వస్తుందని తెలిపారు. ఒక్కో ఎకరానికి రూ.50వేలు వరకు పెట్టుబడువుతుందని, లక్ష రూపాయల వరకు ఆదాయం వస్తుందని చెబుతున్నారు.

చౌడువాడలో అన్న సమారాధన

ప్రజాశక్తి - కె.కోటపాడు : మండలంలోని చౌడువాడ గ్రామంలో శిరిడి సాయిబాబా ఆలయ 26వ వార్షికోత్సవం సందర్భంగా సోమవారం భారీగా అన్న సమారాధన కార్యక్రమాన్ని ఆలయ కమిటీ సభ్యులు రాజి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బాబా ఆలయం వద్ద ఉదయం నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. మధ్యాహ్నం 12 గంటల నుంచి అన్నసమాధాన చేపట్టారు. సాయంత్రం మహిళల కోలాటాలు, తప్పుడు గుళ్ళు, భజనలు వంటి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దాడి ఎరుకునాయుడు, వైసిపి నాయకులు దాట్ల శివాజీరాజు, వైస్ ఎంపీపీ రొంగలి సూర్యనారాయణ, ఎంపీటీసీ ఏటుకూరు రాజేష్, పిఏసిఎస్ అధ్యక్షులు రాజి మోదినాయుడు, పాల సొసైటీ మాజీ అధ్యక్షులు కుమార ఎర్రి నాయుడు, వార్డు సభ్యులు చల్ల సురేష్, చల్లపల్లి శ్రీనివాసరావు, వారధి అప్పారావు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం

ప్రజాశక్తి - బుచ్చయ్య పేట : ఆయుర్వేద వైద్య పితామహుడు ధన్వంతరి జయంతి సందర్భంగా మండలంలోని దిబ్బిడిలో విశ్వ ఆయుర్వేద పరిషత్ ఉత్తరాంధ్ర కన్వీనర్ ఎస్.దుర్గేష్ కుమార్ సోమవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా 356 మంది రోగులకు తనిఖీలు నిర్వహించి మందులు అందజేశారు. ఆయుర్వేద వైద్యంతో దీర్ఘకాలిక రోగాలు నయమవుతాయని తెలిపారు. ప్రపంచ దేశాలు మన ఆయుర్వేద వైద్య విధానాన్ని అనుసరిస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పెదిరెడ్ల మాణిక్యం, వైస్ ఎంపీపీ గొంపా చినబాబు, గ్రామస్తులు పాల్గొన్నారు.

అదుపుతప్పి పొలాల్లోకి దూసుకెళ్లిన కారు

ప్రజాశక్తి -వడ్డాది : బుచ్చయ్యపేట మండలం వడ్డాది - గౌరీపట్నం రహదారిలో సోమవారం కారు అదుపుతప్పి పొలాల్లోకి దూసుకుపోయిన సంఘటన సోమవారం చోటుచేసుకుంది. చోడవరం నుండి వడ్డాది వైపు వస్తున్న కారు అదుపుతప్పి వడ్డాది కస్పా వరి పొలాల్లోకి దూసుకుపోయింది. కారులో నలుగురు ప్రయాణిస్తున్నారు. ఈ సంఘటనలో ఎవరికీ ఇటువంటి ప్రమాదం జరగలేదు. దూసుకుపోయిన కారును క్రేన్ సహాయంతో బయటికి తీసివేశారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వడ్డాది వంతెన కూలిపోవడంతో చోడవరం, అనకాపల్లి, రావికమతం, నర్సీపట్నం వెళ్లే వాళ్లకు ఇదే ప్రధాన రహదారిగా మారింది. దీంతో ఇరుకు రోడ్డు అయినా ప్రయాణం తప్పలేదు. నిత్యం రద్దీగా ఉన్న ఉండే ఈ రోడ్డు మరింత వెడల్పు చేస్తే ఈ ట్రాఫిక్ ఇబ్బందులు ప్రమాదాలు జరగబోవు అని స్థానికులు కోరుతున్నారు.



వరి పొలంలో కారు

ప్రమాదభరిత విద్యుత్ వైర్లను పట్టించుకోరా..?

- జగనన్న కాలనీల్లో ఇళ్లను ఆనుతూ విద్యుత్ లైన్
- పొలాల్లోనూ అందేంత ఎత్తులోనే కరెంట్ తీగలు
- ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా పట్టించుకోని అధికారులు

జగనన్న కాలనీలో ఇంటి పైనుండి ఉన్న విద్యుత్ వైర్లు

ప్రజాశక్తి- బుచ్చయ్యపేట : మండలంలో పలుచోట్ల వేలాడుతూ, అందేంత ఎత్తులో విద్యుత్ వైర్లు ఉన్నా సంబంధిత శాఖ అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. మండలంలో పలు గ్రామాల్లో పంట పొలాలలోనూ, జగనన్న కాలనీలోనూ, రోడ్లకు అడ్డంగా విద్యుత్ వైర్లు కిందకు వేలాడుతున్నా, వాటివైపు కన్నెత్తి చూడడం లేదని స్థానికులు ఆవేదన చెందుతున్నారు. దీంతో పలు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని అంటున్నారు. రెండేళ్ల క్రితం బుచ్చయ్యపేట పొలాల్లో విద్యుత్ వైర్లకు బలై ఒకరు మృతి చెందాడు. సంఘటన జరిగినప్పుడు హడావిడి చేసిన అధికారులు, ఆ తర్వాత పట్టించుకోలేదని, కేవలం చోద్యం చూస్తూ ప్రజల ప్రాణాలతో ఆడుకుంటున్నారని స్థానికులు మండిపడుతున్నారు.

జగనన్న కాలనీల్లోనూ ఇదే పరిస్థితి

మండలంలో జగనన్న కాలనీలకు కేటాయించిన స్థలాల్లో పలుచోట్ల ఇంటి నిర్మాణాలు పైభాగం నుండి విద్యుత్ వైర్లు ఉండడంతో నిర్మాణాలను లబ్ధిదారులు అరకొరగా చేసుకుంటున్నారు. ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియక ఆందోళన చెందుతున్నారు. మండలంలోని ఎప్పన్నపాలెం జగనన్న కాలనీకి కశింకోట బంగారమెట్ట రోడ్డులో కొవ్వూరాళ్ల మెట్ట వద్ద లబ్ధిదారులకు ఇళ్లస్థలాన్ని కేటాయించారు. ఈ స్థలం వద్ద పలువురు లబ్ధిదారులు ఇంటి నిర్మాణాలు చేసుకుంటున్నారు. విద్యుత్ వైర్లు ఇంటి పైభాగం నుండి ఉండడంతో పోతు రాము అనే లబ్ధిదారులు భయపడుతూ వేశారు. పిట్టగోడ కట్టుకోవడానికి భయపడి ఆ నిర్మాణాన్ని విడిచిపెట్టారు. అలాగే దిబిడి తురకవాని చెరువు గట్టు పైన ట్రాన్స్‌ఫార్మర్ వద్ద మనిషి నిలబడితే అందేంత ఎత్తులో విద్యుత్ వైర్లు వేలాడుతున్నాయి. అలాగే పలు గ్రామాల్లో విద్యుత్ వైర్లు వేలాడుతున్న అధికారులు పట్టించుకోకపోవడంతో ప్రమాదాలు సైతం చోటు చేసుకుంటున్నాయి ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి, వేలాడుతూ, ప్రమాదభరితంగా ఉన్న విద్యుత్ వైర్లను సరిచేయాలని కోరుతున్నారు.

తురకవాని చెరువు గట్టుపై అందేంత ఎత్తులో విద్యుత్ వైర్లు

పంట కాలువలను అభివృద్ధి చేయాలి

గ్రామసభలో మాట్లాడుతున్న సర్పంచ్

ప్రజాశక్తి కోటఉరట్ల: ఉపాధి హామీ నిధులతో మండలంలోని సాగునీటి కాలువలను, పొలాలకు వెళ్లే రోడ్లను బాగుచేయాలని పలువురు కోరారు. సోమవారంమండలంలో బికేపల్లి గ్రామంలో ఉపాధి హామీ పథకంపె స్థానిక సర్పంచ్ లింగన్ననాయుడు ఎంపిటిసి రాంబాబు ఆధ్వర్యంలో ఎపిఒ గంగు నాయుడ్ను గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ లింగం నాయుడు మాట్లాడుతూ ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయాలని సూచించారు, ఎంపీటీసీలు రాంబాబు మాట్లాడుతూ ఉపాధి కూలీలకు సకాలంలో వేతనాలు అందించడంతో వంద రోజులు పని కల్పించాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి, సచివాలయ సిబ్బంది, పలువురు రైతులు పాల్గొన్నారు.

భారీ అన్నసమారాధన

అన్న సమారాధనలో పాల్గొన్న ప్రజలు

ప్రజాశక్తి- చీడికాడ : కార్తీక మాసం నాలుగు సోమవారం కావడంతో పలు గ్రామాలలో భారీ అన్నసమారాధన నిర్వఎహించారు. మండలంలోని తురువోలు ఖండివరం శివాలయాల్లోనూ, జి కొత్తపల్లి ఆశ్రమంలో భారీ అన్నసమారాధన నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ కొల్లి సూరి నాయుడు, మాజీ సర్పంచులు బండారు తాతబాబు, కొల్లి పైడినాయుడు, మాజీ ఎంపీటీసీ కొల్లి అప్పలనాయుడు, పెద్దలు దొగ్గ మంగునాయుడు, పుట్ట నాగేశ్వరరావు, ఈశ్వరరావు పాల్గొన్నారు

శివాలయాలు కిటకిట

ప్రజాశక్తి -మాడుగుల : కార్తీక మాస చివరి సోమవారం శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. తెల్లవారుజాము నుండి వందల సంఖ్యలో భక్తులు పూజలు నిర్వహించారు .గ్రామంలోని ఉబ్బలింగేశ్వర స్వామి, స్వర్గ లింగేశ్వర స్వామి, భీమలింగేశ్వర స్వామి, కష్ణ భూపాలేశ్వర స్వామి తదితర శివాలయంలో భక్తులు సందడి నెలకొంది. పురాతన పిట్టగడ్డ శివాలయంతో పాటు జంపేన శివాలయంలో భక్తులు పెద్ద ఎత్తున పూజలు నిర్వహించారు

గౌలుగొండ : కార్తీక మాసం నాల్గోవ సోమవారం కావడంతో దారమతానికి భక్తులు పోటెత్తారు. జలపాతాల వద్ద పుణ్యస్నానాలు ఆచరించి, దార మల్లేశ్వరస్వామిని దర్శించుకున్నారు.

పాయకరావుపేట: మండలంలో నామవరం, పెద్దిపాలెం, గోపాలపట్నం గ్రామాలలోని శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. అధికసంఖ్యలో భక్తులు తరలివచ్చి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అలయప్రాంగణంలో మహిళలు దీపాలు వెలిగించారు. ఎంపిపి పార్వతి తాతారావు, సర్పంచ్ కురుందాస్ రామలక్ష్మి శివ, కక్కుర్తి సుబ్బారావు, గింజాల శ్రీనివాసరావు స్వామిని దర్శించుకున్నారు ఆలయ కమిటీల ఆధ్వర్యంలో భక్తులకు అన్నసమారాధన, ప్రసాద వితరణ చేపట్టారు. కార్యక్రమంలోకమిటీ సభ్యులు ప్రకృతి సుబ్బారావు, గింజల శ్రీనివాసరావు, పల్లా బాబురావు, పక్కుర్తి బాబ్జి , దేవవరపు సతీష్ పాల్గొన్నారు

వాస్తవ సాగుదారుల పేర్లు ఆన్‌లైన్‌లో నమోదుచేయాలి

ప్రజాశక్తి -నక్కపల్లి : మండలంలోని బంగారమ్మ పేట, గునిపూడి గ్రామాలకు చెందిన పేద దళిత ,వెనుకబడి తరగతులకు చెందిన వాస్తవ సాగుదారుల పేర్లను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎం అప్పలరాజు, సిపిఎం మండల కార్యదర్శి ఎం రాజేష్ డిమాండ్ చేశారు. సోమవారం సాగుదారులతో కలిసి తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టారు. అనంతరం డిటి నీరజకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అప్పలరాజు మాట్లాడుతూ 1975లో ఆనాటి ప్రభుత్వం గునిపూడి, బంగారమ్మపేట గ్రామాలలోని పేద దళితులు, వెనుకబడిన తరగతుల వారికి గునిపూడిలో సర్వే నెంబర్లు 203 నుండి 207 వరకు 40 మంది లబ్ధిదారులకు 40 ఎకరాలు భూమిని సీలింగ్ ద్వారా డి -ఫారం పట్టాలు ఇచ్చిందన్నారు. ఆనాటి నుండి ఆ భూములను సాగుచేసుకుని వచ్చిన ఫలసాయంతో వారంతా జీవిస్తున్నారన్నార. అయితే ఆ భూములకు సంబంధించి ప్రస్తుతం ఆన్‌లైన్‌లో 1బి అడంగళ్‌లలో సాగుదార్లుగా వాస్తవ పట్టాదారులు పేర్లు కాకుండా, భూమి కి సంబంధం లేని వారి పేర్లు నమోదు చేసారని, దీని కారణంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు భరోసా, పిఎం కిసాన్ యోజన పథకం ద్వారా భూమికి సంబంధంలేని అనర్హులు లబ్ది పొందుతున్నారని ఆరోపించారు. వెంటనే అనర్హులు పేర్లు ను రికార్డులలో తొలగించి, వాస్తవ పట్టాదార్లు పేర్లు నమోదు చెయ్యాలని, పూర్తిస్థాయిలో సర్వే చేసి వాస్తవ సాగుదారులకు భూమి అప్పగించాలని కోరారు.

డిటికి వినతి పత్రం అందజేస్తున్న అప్పలరాజు, సాగుదారులు

357వ రోజుకు మత్స్యకారుల ఆందోళన



మత్స్యకార దినోత్సవం జరుపుకుంటున్న మత్స్యకారులు

ప్రజాశక్తి -నక్కపల్లి : హెటిరో పైప్‌లైన్ పూర్తిగా తొలగించాలని డిమాండ్ చేస్తూ, మత్స్యకార జెఎసి ఆధ్వర్యంలో చేపట్టిన శాంతియుత మహా ధర్నా సోమవారం నాటికి 357వ రోజుకు చేరింది. ఆందోళన శిబిరం వద్ద మత్స్యకారులు జాతీయ మత్స్యకార దినోత్సవాన్ని జరుపుకున్నారు. కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. పైప్‌లైన్‌కు వ్యతిరేకంగా ధర్నా ప్రారంభించినప్పుడు నుంచి పోరాటాన్ని ముందుకు తీసుకు వెళ్తున్న మత్స్యకార నాయకులు గోసల స్వామిని సన్మానించారు. కార్యక్రమంలో మత్స్యకార నేతలు పిక్కి స్వామి, మైలపల్లి బైరవరాజు, మైలపల్లి జాను, చాపల సోమేశ్, కారే రాజు, చొక్కా గోపి, కారే కోదండ, గోసల స్వామి, మైలపల్లి శివాజీ, కొత్వాల జగ్గా, గోసల వెంకటేష్, మురళి సతీష్ పాల్గొన్నారు.

పాఠ్యపుస్తకాల అందజేత

ప్రజాశక్తి -కోటవురట్ల: మండలంలోని జిల్లా పరిషత్, మండల పరిషత్, ప్రభుత్వ పాఠశాలలకు సెకండ్ సెమిస్టర్ కోర్సుకు సంబంధించి 10,500 పుస్తకాలు వచ్చాయని వాటిని సంబంధిత పాఠశాలలకు అందజేస్తున్నట్లు ఎంఇఒ అప్పారావు తెలిపారు, సోమవారం ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులకు వీటని అందజేసిన ఎంఇఒ, వెంటనే విద్యార్థులకు పంపిణీ చేయాలని సూచించారు.

పుస్తకాలను అందజేస్తున్న ఎంఇఒ

కొత్త మెనూతో నాణ్యమైన భోజనం

మాట్లాడుతున్న ఎంఇఒ అప్పారావు

ప్రజాశక్తి కోటవురట్ల : పాఠశాలల్లోని విద్యార్థులకు కొత్తమెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందజేయాలని ఎంఇఒ అప్పారావు సూచించారు. సోమవారం మండల పరిషత్ సమావేశ మందిరంలో పాఠశాలల హెచ్ఎంలు, మధ్యాహ్న భోజన నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం కొత్తమెనూ ప్రవేశపెట్టిందని,దాన్ని అందరూ పాటించాల్సిందేనన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ పాఠశాల వద్ద కర్రల పొయ్యతో మధ్యాహ్న భోజనం తయారు చేయరాదన్నారు.

రూ.18 లక్షలతో లయన్స్ క్లబ్ గ్రంథాలయం

ప్రజాశక్తి- నర్సీపట్నం టౌన్ : స్థానిక జూనియర్ కళాశాలలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రూ.18లక్షలతో గ్రంథాలయాన్ని ఏర్పాటు చేశారు. గ్రంథాలయం ప్రారంభోత్సవం సందర్భంగా ఇంటర్నేషనల్ లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ విజయకుమార్ రాజు మాట్లాడుతూ నేటి తరానికి గ్రంథాలయాల అవసరం ఎంతో ఉందని, ఆ ఉద్దేశంతోనే లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో దీన్ని ఏర్పాటు చేశామన్నారు. విద్యార్థులు దీన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. దీని నిర్వహణలో ఉపాధ్యాయుల సహకారం ఉండాలన్నారు. కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ అధికారి గోపాలరావు , గవర్నర్ ఉషారాజ్ లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ రఘు, మాజీ గవర్నర్ రాఘవేంద్రరావు తదితరులు పాల్గొన్నారు. ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించి లైబ్రరీలో రూ.55 వేల విలువ చేసే పుస్తకాలను ఉంచారు.

క్రీడా సంబరాల పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి- నర్సీపట్నం టౌన్ : జగనన్న క్రీడా సంబరాలు 2022 పోస్టర్‌ను ఎన్టీఆర్ స్టేడియంలో నర్సీపట్నం మున్సిపల్ ఛైర్‌పర్సన్ గుడబండి ఆదిలక్ష్మి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాల్లో క్రీడా క్లబ్‌లు ప్రారంభించి, క్రీడలను, క్రీడాకారులను స్పోర్ట్స్ అథారిటీ ద్వారా ప్రభుత్వం ప్రోత్సాహిస్తోందన్నారు. ఈ సందర్భంగాఐదు అంశాలలో క్రీడలను నిర్వహించి సీఎం జగన్ జన్మదిన సందర్భంగా విజేతలకు బహుమతులు అందజేస్తారన్నారు. నర్సీపట్నం నియోజకవర్గలో మూడు ఆటల పోటీల్లో ఐదు టీములు జిల్లాకు వెళుతున్నారన్నారు.కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారవేత్త వెలగా నారాయణరావు, శాప్ కోచ్ అబ్బు, క్రీడాకారులు పాల్గొన్నారు.

మినీ ఫిష్ అవుట్‌లెట్ ప్రారంభం

అవుట్‌లెట్‌లో చేపలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే బాబూరావు

ప్రజాశక్తి -ఎస్ రాయవరం : మండలంలోని కోరుప్రోలు గ్రామంలో సోమవారం ఆంధ్రా మినీ ఫిష్ రిటైల్ అవుట్‌లెట్ పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబురావు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి మత్స్యకారుల సమస్యలను పరిష్కరించి, వారి జీవన విధానం మెరుగుపరచాలన్న సంకల్పంతో వ్యాపార సముదాయాన్ని నిర్మించి, మినీ ఫిష్ అవుట్‌లెట్‌లను ఏర్పాటు చేశారన్నారు. లబ్దిదారులకు 40శాతం సబ్సిడీతో ప్రభుత్వం ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేసిందన్నారు. జిల్లాలో మొదటి కేంద్రం ఇదేనని, స్థానిక పైడితల్లి మత్స్యకార సొసైటీ సభ్యుల ఆధ్వర్యంలో ఈ యూనిట్ ను నిర్వహిస్తారన్నారు. అనకాపల్లి జిల్లా ఫిషరీస్ జాయింట్ డైరెక్టర్ లక్ష్మణరావు, ఉమ్మడి విశాఖ జిల్లా అప్కాబ్ డైరెక్టర్ మాతా గురునాధరావు, వైసీపీ సీనియర్ నాయకులు చేకూరి రాముడాజు, పోలిశెట్టి పెద ఈశ్వరరావు, కేంద్ర నిర్వాహకులు అంగా నారాయణరావు, సీనియర్ మత్స్యకార నాయకులు కర్రి నూకరాజు పాల్గొన్నారు.

గ్రంథాలయానికి భవనం నిర్మించాలి

మాట్లాడుతున్న ఎంపీపీ పెదబాబు

ప్రజాశక్తి -మాడుగుల : పురాతనమైన మాడుగుల గ్రంథాలయానికి పక్కా భవనం నిర్మించాలని, దీనిపై ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడును కలిసి విన్నవిద్దామని సమావేశంలో పలువురు వ్యక్తులు అభిప్రాయపడ్డారు. సోమవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఎంపిపి వేమవరపు రామధర్మజ (పెదబాబు) మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞానాన్ని పెంపొందించడంతోపాటు విద్యార్థుల భవిష్యత్తుకు గట్టి పునాది అవుతాయని అన్నారు. మాజీ సర్పంచ్ దంగేటి సూర్యారావు మాట్లాడుతూ సోషల్ మీడియా ప్రభావం బాగా పెరిగినప్పటికీ గ్రంథాలయాల అవసరం ఇప్పటికి ఎంతగానో ఉందన్నారు. కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి ఎడ్లవెంకటేశ్వర్లు, సర్పంచ్ ఎడ్ల కళావతి ఉపసర్పంచ్ శ్రీనాథ్ శ్రీనివాసరావు, వేమన గణేష్, ఉపాధ్యాయులు బాబీ మాస్టర్, సూర్యనారాయణ పాల్గొన్నారు.

దంత వైద్యశిబిరానికి విశేష స్పందన

రోగులను పరీక్షిస్తున్న గీతం దంత వైద్యులు

ప్రజాశక్తి- చీడికాడ : మండలంలోని జి కొత్తపల్లి గ్రామంలో రామానంద్‌గిరి ఆశ్రమంలో గీతం యూనివర్సిటీ సహకారంతోసర్పంచ్ కొల్లి సూరినాయుడు, గ్రామ పెద్దల ఆధ్వర్యంలో ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించారు. కొత్తపల్లి పరిసర గ్రామాల నుంచి అధిక సంఖ్యలో దంతసమస్యలతో రోగులు వచ్చి వైద్యపరీక్షలు చేయించుకున్నారు. గీతం దంత వైద్యకళాశాల ప్రొఫెసర్ సునీల్ కుమార్ ఆధ్వర్యంలో హౌస్ సర్జన్లు దీపిక, సౌమ్య, సంతోషి, శిరీష, శరణ్య, నవ్య, ప్రసాద్ రోగులకు సేవలందించారు. మాజీ సర్పంచులు బండారు తాతబాబు, పైడమనాయుడు, దొగ్గ మంగునాయుడు పాల్గొన్నారు

రూ.2.5 కోట్లతో 10 అంబులెన్స్‌లు

కొనుగోలుకు సిద్ధమైన హెచ్‌పిసిఎల్

కలెక్టర్‌కు ఒప్పందపత్రాలు ఇస్తున్న హెచ్‌పిసిఎల్ ఈడీ

ప్రజాశక్తి - కలెక్టరేట్ : ప్రజలకు ఉపయుక్తంగా ఉండేందుకు 10 అంబులెన్స్‌లను కొనుగోలు చేసి జిల్లా కలెక్టర్‌కు అందించడానికి హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ విశాఖ రిఫైనరీ ముందుకు వచ్చింది. రూ.2.5 కోట్ల వ్యయంతో వీటిని కొనుగోలు చేసి జిల్లా కలెక్టర్‌ను అందిస్తారు. దీనికి సంబంధించిన ఒప్పంద పత్రాలపై సోమవారం హెచ్‌పిసిఎల్ ఇన్‌ఛార్జి ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ విఆర్‌వి.రతన్ రాజ్ సమక్షంలో చీఫ్ జనరల్ మేనేజర్ (హెచ్‌ఆర్) కె.నగేష్ సంతకాలు చేశారు. ఒప్పంద పత్రాలను జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జునకు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మల్లికార్జున మాట్లాడుతూ హెచ్‌పిసిఎల్ సంస్థ సామాజిక బాధ్యతగా అత్యవసర సమయాలలో ప్రజలకు ఉపయుక్తంగా నిలిచేలా అంబులెన్స్‌లను అందించడం మంచి పరిణామమన్నారు. విఆర్‌వి.రతన్‌రాజ్ మాట్లాడుతూ అత్యవసర సమయాల్లో అంబులెన్స్‌లు ప్రాణవారధులుగా నిలుస్తున్నాయన్నారు. కె.నగేష్ మాట్లాడుతూ హెచ్‌పిసిఎల్ పరిసర ప్రాంతాలు, మల్కాపురం, గాజువాక ప్రాంతాలకు కొన్ని అంబులెన్స్‌లను జిల్లా యంత్రాంగం కేటాయించాలని సూచించారు. కార్యక్రమంలో పరిశ్రమల శాఖ జిఎం రామలింగరాజు తదితరులు పాల్గొన్నారు.

త్వరలోనే ఆధునిక చేపల మార్కెట్ ప్రారంభం

కలెక్టర్‌ను కలిసిన మత్స్యకార నాయకులు, ఎమ్మెల్యే వాసుపల్లి

ప్రజాశక్తి - కలెక్టరేట్ : ఫిషింగ్ హార్బర్‌లో అన్ని సదుపాయాలతో రూ.2.75 కోట్లతో నిర్మించిన ఆధునిక చేపల మార్కెట్‌ను త్వరలోనే ప్రారంభిస్తామని విశాఖ దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ తెలిపారు. మత్స్యకార దినోత్సవంలో భాగంగా సోమవారం కలెక్టర్‌ను ఎమ్మెల్యే వాసుపల్లి, పలువురు మత్స్యకార నాయకులు కలిశారు. ఈ సందర్భంగా మత్స్యకారుల టోపీని, చేపను కలెక్టర్‌కు బహూకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రూ.151.81 కోట్లతో విశాఖపట్నం ఫిషింగ్ హార్బర్ ఆధునికీకరణకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. అందుకు అవసరమైన డిపిఆర్‌లు సిద్ధం చేసి టెండర్లు పిలిచామన్నారు. మత్స్యశాఖ సెక్రటరీ కె.జితేంద్రనాథ్ షైన్ హార్బర్‌ను ఇటీవల సందర్శించి మత్యకారుల అవసరాలను అడిగి తెలుసుకున్నారని తెలిపారు. ఈ నెల 12న ప్రధాని నరేంద్ర మోడీ దీనికి శంకుస్థాపన చేసిన విషయాన్ని గుర్తు చేశారు. కార్యక్రమంలో ఫిషరీస్ జాయింట్ డైరెక్టర్ సుమలత, మత్స్యకార అసోసియేషన్ నాయకులు బర్రి కొండబాబు, వీరన్న, ఎల్లారావు, వాసుపల్లి నారాయణరావు, వెంకటేశ్వరరావు, మైలపిల్లి లక్ష్మణరావు, దానయ్య పాల్గొన్నారు.

మరుగుదొడ్ల వినియోగంపై అవగాహన

ర్యాలీ చేస్తున్న విద్యార్థులు

ప్రజాశక్తి -నర్సీపట్నం టౌన్ : అనేక వ్యాధులకు కారణమైన ఆరుబయట మలవిసర్జనను మానుకోవాలని, ఇంటింటి మరుగుదొడ్లను నిర్మించి, వాటిని వినియోగించాలన్నారు. సోమవారం ప్రపంచ బహిరంగ మలవిసర్జన నిర్మూలన రోజు సందర్భంగా జలజీవన్ మిషన్, ఎఐఐఎల సంయుక్త ఆధ్వర్యాన నర్సీపట్నం మండలం అమలాపురం పంచాయతీలో బహిరంగ మలవిసర్జన అనర్థాలపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ శెట్టి శ్రీనివాస రావు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి భోజన సమయం ముందు, తర్వాత సబ్బుతో చేతులు శుభ్రపరుచుకోవాలన్నారు. జలజీవన మిషన్ ద్వారా ఇంటింటి కుళాయి ఏర్పాటు చేస్తామన్నారు పంచాయతీ కార్యదర్శి ఎం. రమణ , పాఠశాల హెచ్‌ఎం ఎల్వి. ప్రతాప్, ఆశ వర్కర్ లక్ష్మి, సూర్యకాంతం, సచివాలయం సిబ్బంది ఝాన్సీ, లావణ్య, మౌనిక, ప్రసాదు ఉపాధ్యాయులు పివి. కనకరాజు, ఎస్. జ్యోతి పాల్గొన్నారు. విద్యార్థులతో నినాదాలు చేస్తూ ర్యాలీ చేశారు.

మత్స్యకారులను ఎస్‌టి జాబితాలో చేర్చాలి

మత్స్యశాఖ అధికారికి వినతి పత్రం ఇస్తున్న సంఘం నేతలు

ప్రజాశక్తి-నక్కపల్లి : ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు మత్స్యకారులను ఎస్‌టి జాబితాలో చేర్చాలని జాతీయ మత్స్యకార సంఘ కమిటి సభ్యులు డిమాండ్ చేశారు. సోమవారం జాతీయ మత్స్యకార దినోత్సవం సందర్భంగా టిడిపి మండల అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్‌తో కలిసి ఉప తహాశీల్దర్ నీరజ, మత్స్యశాఖ అభివృద్ధి అధికారి విజయకృష్ణకు వినతిపత్రం అందజేసారు. ఈ సందర్భంగా జాతీయ మత్స్యకార సంఘ సభ్యులు కొవిరి వెంకటేష్, సింహద్రి, కోదండరావు, శ్రీను, శివ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో మాదిరిగా వలలు, ఇంజిన్లు, బోట్లు, జిపిఎస్.పరికరాలు మత్స్యకారులకు 75 శాతం సబ్సిడీతో అందించాలన్నారు. ప్రభుత్వం వేట నిషేధ పరిహారాన్ని రూ.పది వేలు నుంచి రూ30వేలకు పెంచి, చేపల వ్యాపారం చేసే మహిళలకు కూడా వర్తింప చేయాలని కోరారు. మత్స్యకార గ్రామాలలో సముద్రతీరానికి వెళ్ళేందుకు ప్రతి గ్రామంలో సిసి. రోడ్డులు నిర్మాణం చేపట్టలన్నారు. మత్స్యకార గ్రామాల్లో తాగునీటి సమస్య పరిష్కరించాలని కోరారు..సముద్ర తీరప్రాంత భూములపై మత్స్యకారులకు హక్కు కల్పిస్తూ, పట్టాలు ఇవ్వాలనీ, జట్టీలు నిర్మించాలనీ, తీర ప్రాంత పరిరక్షణ చట్టం సిఆర్.జెడ్.తప్పనిసరిగా అమలు చేయాలని కోరారు మత్స్యకార పిల్లల చదువులకు ప్రత్యేక రెసిడెన్సియల్ పాఠశాలలు ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో జాతీయ మత్స్యకార సంఘ సభ్యులు ఎరిపిల్లి అప్పలరాజు, సంతోష్, ఎస్.అప్పలరాజు, కోడ ఆదిరాజు, ప్రసాద్, తాతాజీ, వీరబాబు పాల్గొన్నారు.

జివిఎంసి ఎడిహెచ్ దామోదరరావుకు

డీడీగా ఉద్యోగోన్నతి

ఎం.దామోదరరావు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : జివిఎంసిలో అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ హార్టికల్చర్‌గా విధులు నిర్వహిస్తున్న ఎం.దామోదరరావు డిప్యూటీ డైరెక్టర్‌గా ఉద్యోగోన్నతి పొందారు. ఈ మేరకు మున్సిపల్ అండ్ అడ్మినిస్ట్రేషన్ ప్రత్యేక అధికారి వై.శ్రీలక్ష్మి ఉత్తర్వులు జారీ చేశారు. ఉద్యాన వన విభాగపు అధికారిగా పూర్తి బాధ్యతలు చేపట్టనున్న దామోదరరావును పలువురు అధికారులు అభినందించారు. నగరాభివృద్ధికి దామోదర్‌రావు అందించిన సేవలను వీరు కొనియాడారు. మొక్కల పెంపకంతో పాటు పార్కుల అభివృద్ధిలోనూ ఆయన విశేష కృషి చేశారని పలువురు పేర్కొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రధాన ధ్యేయం

ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ

లబ్ధిదారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ధర్మశ్రీ

ప్రజాశక్తి-రోలుగుంట : ప్రజాసంక్షేమమే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ధ్యేయమని చోడవరం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ అన్నారు. సోమవారం మండలంలోని పడాలపాలెంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఇంటింటికీ వెళ్లిసంక్షేమ పథకాల అమలు తీరును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఇంకా అర్హులై ఉండి ఎవరికైనా సంక్షేమ పథకాలు అందకపోతే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో ఎంపిపి యర్రంశెట్టి శ్రీనివాసరావు, సర్పంచ్ పి.సత్యవతి, వైసిపి నాయకులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

సామాజికవేత్త శర్మకు సన్మానం

శర్మను సత్కరిస్తున్న ఆలయ చైర్మన్ వెంకటేశ్వరరావు

ప్రజాశక్తి-నక్కపల్లి: నక్కపల్లి గ్రామానికి చెందిన సామాజికవేత్త, టైపు మాస్టారు నవర నూకరాజు శర్మకు ఉపమాక శివాలయంలో ఆలయ కమిటీ సోమవారం ఘనంగా సన్మానించింది. రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ, శివాలయం చైర్మన్ చెరుకూరి వెంకటేశ్వరరావు, ఎంపిడిఒ సీతారామరాజు, ఉపమాక వెంకన్న ఆలయ ప్రధాన అర్చకులు ప్రసాద్ ఆచార్యులు తదితరులు శర్మను ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా శర్మ సేవలను పలువురు కొనియాడారు. కార్యక్రమంలో ఇఒపిఆర్‌డి వెంకటనారాయణ, గ్రామస్తులు కొప్పిశెట్టి రమణ, కృష్ణ, కొప్పిశెట్టి హరి, కొల్లాటి బుజ్జి పాల్గొన్నారు

సిబ్బంది కొరతతో వైద్యసేవలు మృగ్యం

ప్రజాశక్తి-గొలుగొండ : మండలంలోని కృష్ణదేవిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బంది కొరత తీర్చాలని జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాజాన వీరసూర్యచంద్ర డిమాండ్ చేశారు. పిహెచ్‌సిలో వైద్యులు, సిబ్బంది పోస్టులు ఖాళీగా ఉండటంతో రోగులకు పూర్తి స్థాయిలో వైద్య సేవలు అందటం లేదన్నారు. ల్యాబ్ టెక్నీషియన్ ఇటీవల బదిలీ అయ్యారని, ముగ్గురు స్టాప్‌నర్సుల్లో ఇద్దరు మెటర్నిటీ లీవ్‌లో ఉన్నారని, డాక్టర్ కూడా ఉన్నత చదువుల కోసం దీర్ఘకాలిక సెలవులో ఉన్నారన్నారు. కృష్ణదేవిపేట పిహెచ్‌సి సమస్యలపై అధికారులు దృష్టిసారించి తగు చర్యలు తీసుకోవాలని కోరారు.